ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 28 మే 2026 | సంపుటి: 22 | సంచిక: 239 | వెల: రూ.7 | పేజీలు: 12+8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ప్రధానితో తమిళ సీఎం విజయ్ భేటీ
### రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి
**పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, మే 27 (నినాదం):** తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధ వారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం.



2



## పెరుగుతున్న ఎండల తీవ్రత
### అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన
2

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

- న్యూఢిల్లీ, మే 27 (నినాదం)



## రణరంగంగా మారిన గాంధీభవన్
### మంత్రుల సమక్షంలోనే నేతల బాహాబాహీ
2

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మమూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హాజీ బాహాబాహీకి దిగారు.

హైదరాబాద్, మే 27 (నినాదం)



2

## మాజీ సీఎం విజయన్ ఇంటివద్ద ఉద్రిక్తత
### ఈడీ అధికారుల కారుపై రాళ్లదాడి

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించిన పినరయి మద్దతుదారులు.. ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు.

-తిరువనంతపురం, మే 27 (నినాదం)



## టిడిపి మహానాడుకు 'రికార్డు' స్పందన
### పాల్గొన్న ఆరు లక్షల మంది
2

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడుకు రికార్డు స్థాయిలో స్పందన లభించింది. హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన ఈ మహానాడులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్లస్టర్లతో పాటు తెలంగాణ, అండమాన్, ఇతర దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొన్నారు.

- అమరావతి, మే 27 (నినాదం)

## అకాల వర్షం... అల్లకల్లోలం
### పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం

కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన


తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్



2

భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షం ఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలకు మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది.

- హైదరాబాద్, మే 27 (నినాదం)



## తుమ్మిడిహట్టిపై చర్చకు సిద్ధం
### మహారాష్ట్ర సీఎంకు రేవంత్ రెడ్డి లేఖ

తెలంగాణ ప్రతినిధులకు మహారాష్ట్ర సమయం ఇవ్వాలని కోరిన సీఎం

తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయమివ్వాలని, అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని రేవంత్ కోరారు.

2

- హైదరాబాద్, మే 27 (నినాదం)

## పుష్కర స్నానం... పులకిస్తున్న భక్త జనం
### ఏడవ రోజు పెరిగిన భక్తుల రద్దీ
**చల్లబడిన వాతావరణంతో పెరిగిన భక్తుల తాకిడి**

**పుష్కర స్నానం ఆచరించిన స్వామీజీలు**

7

## అధికారులకు సీఎం రేవంత్ హై అలర్ట్!
### భారీ వర్ష సూచన
### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం**

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్**



వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

- హైదరాబాద్, మే 27 (నినాదం)

2

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు
### పంటల కొనుగోలు లేక దీనావస్థ
**వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి**

**బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి**

**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

- హైదరాబాద్, మే 27 (నినాదం)



## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్
### సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్, మే 27 (నినాదం):** పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో ...మిగతా 2లో



## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ
### ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి



**జీహెచ్ఎంసీ పరిధిలో 18 వేల ఇళ్లు మంజూరు**

**కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, మే 27 (నినాదం)** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ..మిగతా 2లో

## సీబీఎస్ఈ త్రిభాషా సూత్రం
### కేంద్రానికి 'సుప్రీం' నోటీసులు

**న్యూఢిల్లీ, మే 27 (నినాదం):** జులై 1 నుంచి 9వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలోనే సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం. పంచోలీలతో ..మిగతా 2లో



## కర్నాటకలో మారుతున్న సమీకరణాలు



2

### సిద్ధరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన
**నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం**

**30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం**

**సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం**

## సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది
### టీడీపీ పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే

- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి
- మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
- మహానాడు మోడల్ మారింది తప్ప.. విధానం మారలే
- మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు

2



**అమరావతి, మే 27 (నినాదం):** విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు.



## మహిళలకు టీడీపీ పెద్దపీట
### పార్టీ పరంగా 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం
2

**తీర్మానం ప్రతిపాదించిన వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్**



## ప్రధానితో తమిళ సీఎం విజయ్ భేటీ

తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్–విజయ్ పోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్ను కలుసుకోనున్నారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

## రణరంగంగా మారిన గాంధీభవన్

ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హాజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ అల్ హాజీల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు. గాంధీభవన్ లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాకకు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## మాజీ సీఎం విజయన్ ఇంటివద్ద ఉద్రిక్తత

ఈ క్రమంలో ఈడీ అధికారులపై దాడికి పాల్పడ్డారు. వారి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు, కేంద్ర బలగాలు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సమయంలో వాహనంలో మహిళా అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఆందోళనకారులను సీపీఎం కార్యకర్తలుగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనను ఈడీ తీవ్రంగా పరిగణించింది. ఆందోళనకారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరువనంతపురంలోని థంపనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలావుంటే కేరళం మాజీ సీఎం పినరయి విజయ్ నివాసంలో ఈడి రెయిడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఆయన మద్దతుదారులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. బుధవారం తిరువనంతపురంలో సోదాల అనంతరం తిరిగి వెళుతున్న ఈడీ అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు రాళ్లతో వాహనంపై దాడి చేయడంతో కారు అద్దాలు దెబ్బతిన్నాయి. ఈడీ రాక నేపథ్యంలో పినరయి విజయన్ నివాసానికి ఆయన మద్దతుదారులు భారీగా చేరుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈడీ అధికారుల వాహనాన్ని అక్కడి నుంచి పంపించేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలని ఈడి దాడులు నిర్వహిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రిటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) కేసులో మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసాలతో సహా కేరళంలోని 10 ప్రాంగణాల్లో ఈడి సోదాలు నిర్వహిస్తోంది. తిరువనంతపురంలోని మాజీ సీఎం విజయన్ ప్రస్తుత నివాసంతో పాటు ఆయన స్వస్థలమైన కన్నూర్‌లోని మరో ప్రాంగణం, మాజీ సీఎం విజయన్ అల్లుడు, మాజీ మంత్రి మొహమ్మద్ రియాజ్‌కు చెందిన నివాసంలో (కోజికోడ్) కూడా ఈడీ రెయిడ్స్ నిర్వహించింది. సోదాల సమయంలో మాజీ సీఎం, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉండగా బయట మద్దతుదారులు నిరసనలకు తెరతీశారు. సెక్యూరిటీ సిబ్బందిపై కొందరు దాడికి దిగే ప్రయత్నం చేయడంతో పార్టీ సీనియర్ నేతలు వారిని అడ్డుకుని శాంతింపజేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాజీ సీఎం విజయన్ కూతురు వీణా విజయన్‌కు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక సొల్యూషన్స్ నుంచి ఎలాంటి సేవలు పొందకుండానే సీఎంఆర్ఎల్ డబ్బులు చెల్లించిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ రెయిడ్స్ నిర్వహించింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కూడా రంగంలోకి దిగింది. మొత్తం రూ.2.7 కోట్లు సీఎంఆర్ఎల్ నుంచి ఎక్సాలాజికకు అందినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐటీ సర్వీసులు, కన్సల్టెన్సీ సేవల మాటున ఈ చెల్లింపులు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈడీ కేసును కొట్టేయాలంటూ సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు ఇటీవలే తోసిపుచ్చింది. మరోవైపు, ఈ ఆరోపణలను మాజీ సీఎం విజయన్ గతంలోనే కొట్టిపారేశారు. తమ ఇమేజీని దెబ్బతీసే లక్ష్యంగా ఈ ఆరోపణలు పుట్టుకొచ్చాయని చెప్పారు.

# అకాల వర్షం...అల్లకల్లోలం

సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబానగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక జిల్లాలోని మెదక, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట,



చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచి పోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

## అధికారులకు సీఎం రేవంత్ హై అలర్ట్!

రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి**

ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్టేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి



పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

## టిడిపి మహానాడుకు 'రికార్డు' స్పందన

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. మొత్తం ఆరు లక్షల మంది కార్యకర్తలు మహానాడులో పాల్గొన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల ద్వారా కార్యకర్తలు తమ ఐడీ కార్డులతో హాజరు నమోదు చేసుకున్నారని తెలిపారు. రామ్మోహన్ నాయుడు ఈ ప్రకటన చేయగానే మహానాడులో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. ఒక ప్రాంతీయ పార్టీ హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు నిర్వహించడం, లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనడం రికార్డు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

**మొదటి పేజీ తరువాయి**

రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథపై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

## తుమ్మిడిహట్టిపై చర్చకు సిద్ధం

తుమ్మిడిహట్టి ఎత్తుపై మహారాష్ట్రతో చర్చించాల్సిన అవసరం ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి గతంలో 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ వల్ల ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లొస్తాయని, ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువేనని రేవంత్ లేఖలో పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ త్రిభాషా సూత్రం

**మొదటి పేజీ తరువాయి**

కూడిన ధర్మాసనం.. కేంద్రం, సీబీఎస్ఈ, ఎన్‌సీఈఆర్‌టీలకు ఈ అంశంపై నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఈ వ్యవహారం రాజ్యాంగపరమైన అంశాలతో ముడిపడి ఉందని సిబల్ అన్నారు. భాష అనేది ఛాయిస్‌కి సంబంధించిన విషయమని, దానిని బలవంతంగా రుద్దలేమని తెలిపారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. 2026–27 విద్యా సంవత్సరంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు రెండు భారతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా చదవాలని సీబీఎస్ఈ పేర్కొంది. ఏదైనా విదేశీ భాషను చదవాలని కోరుకునే విద్యార్థులు తృతీయ భాషగా మాత్రమే దాన్ని ఎంపిక చేసుకోవచ్చని ఈనెల 15న జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది. నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)– 2020, పాఠశాల విద్య జాతీయ పాఠ్య ప్రణాళిక– 2023కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది.

## కర్నాటకలో మారుతున్న సమీకరణాలు

**న్యూఢిల్లీ, మే 27 (నినాదం):**

కర్నాటకం క్లైమాక్సకు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేకఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం.

# సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈక్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగు వారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్సకు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరినీచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తలరాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరించారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. 'ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ప్లస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మహిళలకు టీడీపీ పెద్దపీట

**అమరావతి, మే 27 (నినాదం):**



మహానాడు వేదికగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రతిపాదన చేశారు. పార్టీ పరంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రతిపాదిస్తూ కీలక చర్చకు శ్రీకారం చుట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయాల్లోనే కాక జాతీయస్థాయిలో కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రతిపాదన మరింత ప్రాధాన్యాన్ని తీసుకువచ్చింది. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, నిర్ణయాత్మక స్థానాల్లో వారికి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నిర్ణయం ఉందని నాయకులు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే అంశంతో సంబంధం లేకుండా పార్టీ అంతర్గత వ్యవస్థలోనే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లోకేశ్ ప్రతిపాదించడం విశేషంగా మారింది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ భవిష్యత్తు కార్యాచరణలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడు వేదికగా వచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

# శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

## ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్, నినాదం:

అమెరికా`ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కూడా చెప్పారు . కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము అణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఇరాన్ శుద్ధి చేసిన ఆ యురేనియాన్ని అమెరికాకు అప్పగించాలని లేకపోతే నాశనం చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. శుద్ధి చేసిన యురేనియంను నిర్వీర్యం చేసేందుకు అమెరికాకు అప్పగించాలి. లేకపోతే అటామిక్ ఎనర్జీ కమిషన్ లేక దాని సమానస్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకొని.. ఒక ఆమోద యోగ్యమైన ప్రదేశంలో దానిని నాశనం చేయాలని ట్రంప్ రాసుకొచ్చారు. తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. 70కి పైగా హెజ్‌బొల్లా స్థావరాలను టార్గెట్ చేసింది. 10 కమాండ్ సెంటర్లు సహా ఆయుధ డిపోలను ధ్వంసం చేసినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది.

# ఎండల తీవ్రత మరింత పెరుగుదల

### రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ : ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఎండల తీవ్రత మరింతగా కొనసాగనుంది. వరుసగా రోహిణి రెండోరోజు కూడా ఎండలు మండుతున్నాయి. నిజానికి రుతుపవనాలు ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది. రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.



# సంతాన ప్రాప్తి, ఐశ్వర్య ప్రదాయిని: పద్మిని ఏకాదశి వ్రతం

**పద్మిని ఏకాదశి ఉపవాసం:**
**ఆధ్యాత్మిక సాధన - వైజ్ఞానిక సత్యం**

హిందూ ధార్మిక సంప్రదాయంలో కాల గణన అనేది కేవలం లౌకిక అవసరాల కోసం ఏర్పడింది కాదు; అది మానవ జీవనాన్ని ఆధ్యాత్మిక ఉన్నతి వైపు నడిపించే ఒక దివ్య మార్గం. ఈ కాల చక్రంలో ప్రతి మాసానికి, ప్రతి తిథికి ఒక విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. అటువంటి తిథులలో అత్యంత పుణ్యప్రదమైనది, హరిప్రియమైనది ఏకాదశి తిథి. సాధారణంగా చాంద్రమానం ప్రకారం సంవత్సరానికి ఇరవై నాలుగు ఏకాదశులు వస్తాయి. కానీ, సూర్య గమనానికి, చంద్ర గమనానికి మధ్య ఉన్న కాల వ్యత్యాసాన్ని సమన్వయం చేస్తూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఖగోళ శాస్త్ర నియమబద్ధంగా సంభవించే అధిక మాసంలో మరో రెండు ఏకాదశులు అదనంగా చేరతాయి. ఆ అదనపు తిథులలో అధిక మాసపు శుక్ల పక్షంలో వచ్చే పరమ పవిత్రమైన ఏకాదశినే 'పద్మిని ఏకాదశి' అని పిలుస్తారు. దీనినే 'కమలా ఏకాదశి' అని కూడా అంటారు. వైష్ణవ సంప్రదాయంలో అధిక మాసానికి 'పురుషోత్తమ మాసం' అని పేరు ఉండడం వల్ల, ఈ మాసంలో వచ్చే పద్మిని ఏకాదశి వ్రత ఆచరణకు సాధారణ ఏకాదశుల కంటే అనంత రెట్ల పుణ్యఫలం లభిస్తుందని పురాణ వాఙ్మయం ఘోషిస్తోంది. ఈ రోజున ఉపవాస దీక్షను ఆచరించి శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే కోటి యజ్ఞాలు చేసిన ఫలితంతో పాటు అశ్వమేధ యాగానికి మించిన సత్ఫలితాలు లభిస్తాయని హైందవ ధర్మ నిష్ఠుల నమ్మకం. 'పద్మిని' అనే పదానికి కమలసంబంధమైనది, సాక్షాత్తు లక్ష్మీ స్వరూపమైనది అనే గంభీరార్థాలు ఉన్నాయి. అందువల్ల ఈ ఏకాదశిని కేవలం నారాయణుని అనుగ్రహం కోసమే కాక, అష్టైశ్వర్య ప్రదాత అయిన శ్రీమహాలక్ష్మి కటాక్షాన్ని కూడా ఏక కాలంలో పొందే దివ్య దినంగా భక్తులు భావిస్తారు.

భారతీయ సనాతన పురాణాలలో ఈ ఏకాదశి యొక్క మహిమను, విశిష్టతను వ్యాస మహర్షి విస్తారంగా వర్ణించారు. ముఖ్యంగా 'స్కాంద పురాణం', 'పద్మ పురాణం' లోని ఉత్తర ఖండంలో పద్మిని ఏకాదశి వైభవం సుదీర్ఘంగా ప్రస్తావించబడింది. ద్వాపర యుగంలో ధర్మరాజు అయిన యుధిష్ఠిరుడు శ్రీకృష్ణుడిని అధిక మాస విశిష్టతను, అందులో వచ్చే శుక్లపక్ష ఏకాదశి ప్రాముఖ్యతను వివరించమని కోరినప్పుడు, పరమాత్ముడైన ఆ కృష్ణ పరమాత్మ స్వయంగా ఈ వ్రత విధానాన్ని వివరించినట్లు కథనం. సాధారణ మాసాల్లో చేసే దానధర్మాలు, నదీ స్నానాలు ఒక ఎత్తయితే, పురుషోత్తమ మాసంలో చేసే పద్మిని ఏకాదశి వ్రతం మానవుడి అనంత జన్మల పాపక్షయాన్ని కలిగించి, అంతిమంగా మోక్ష మార్గాన్ని సుగమం చేస్తుందని జగద్గురువు అయిన శ్రీకృష్ణుడు పేర్కొన్నాడు. భౌతిక ప్రాపంచిక సుఖాలలో మునిగి తేలే మానవుడికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రసాదించే అమృత ఘడియ ఈ తిథి.

పద్మిని ఏకాదశి ఆవిర్భావానికి మరియు దాని ప్రాశస్త్యానికి సంబంధించి పురాణాలలో ఒక అద్భుతమైన చారిత్రక కథనం ప్రసిద్ధిలో ఉంది. త్రేతాయుగంలో హైహయ వంశానికి చెందిన కృతవీర్యుడు అనే రాజు మహిష్మతీ నగర రాజధానిగా భూమండలాన్ని పరిపాలించేవాడు. ఆయన మహాబలశాలి, సత్యసంధుడు, ధర్మపరాయణుడు అయినప్పటికీ, అతనికి సంతానం కలగలేదు. సామ్రాజ్య లక్ష్మి ఉన్నా, సంతాన లక్ష్మి లేకపోవడంతో ఆ రాజు, అతని భార్య అయిన పద్మిని తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. పుత్రసంతానం లేని జీవితం నిరర్థకమని భావించిన ఆ రాజదంపతులు, రాజ్యభారాన్ని అమాత్యులకు అప్పగించి, గంధమాదన పర్వతానికి తరలివెళ్లి కఠోర తపస్సు ప్రారంభించారు. కృతవీర్యుడు వేల సంవత్సరాలు తపస్సు చేసినా ఆశించిన ఫలితం దక్కలేదు. ఆ సమయంలో పద్మిని దేవి అనసూయా మాతను ఆశ్రయించి, తన భర్త తపస్సుకు ఫలితం దక్కే మార్గాన్ని, సంతాన ప్రాప్తిని కలిగించే వ్రతాన్ని ఉపదేశించమని ప్రార్థించింది. అప్పుడు అనసూయ ఆమెకు ముల్లోకాలలో అత్యంత దుర్లభమైన, మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక మాస పద్మిని ఏకాదశి వ్రతాన్ని శాస్త్రోక్తంగా ఆచరించమని సూచించింది. అనసూయా దేవి ఆజ్ఞానుసారం పద్మిని దేవి అత్యంత నిష్ఠతో, నిర్జల ఉపవాసంతో, రాత్రి జాగరణలతో ఆ ఏకాదశి వ్రతాన్ని సంపూర్ణం చేసింది.

ఆమె అచంచలమైన భక్తికి, వ్రత ప్రభావానికి ప్రసన్నుడైన లక్ష్మీపతి శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమై, వరం కోరుకోమనగా, ఆమె తన భర్త కోరికను తీర్చమని వేడుకుంది. అప్పుడు విష్ణుమూర్తి కృతవీర్యుడికి ముల్లోకాలలో ఎవరి చేతిలోనూ ఓడిపోని, కేవలం భగవదంశ సంభూతుడి చేతిలో మాత్రమే మరణం పొందే పరాక్రమవంతుడైన కుమారుడు జన్మిస్తాడని వరమిచ్చాడు. ఆ వ్రత ఫలంగా, పద్మిని దేవి గర్భాన కార్తవీర్యార్జునుడు జన్మించాడు. సహస్రబాహువులతో, అజేయమైన శౌర్యంతో విరాజిల్లిన కార్తవీర్యార్జునుడు లంకాధినేత అయిన రావణాసురుడిని సైతం యుద్ధంలో ఓడించి బంధించిన మహావీరుడు. ఒక సాధారణ స్త్రీ ఆచరించిన వ్రతం వల్లే అంతటి అసాధారణ కుమారుడు జన్మించాడనే ఈ పురాణ గాథ ద్వారా పద్మిని ఏకాదశి వ్రతం సంతాన ప్రాప్తిని, పోయిన ఐశ్వర్యాన్ని, శత్రువులపై విజయాన్ని ప్రసాదిస్తుందని భక్తులలో అచంచలమైన విశ్వాసం ఏర్పడింది.

ఈ ఏకాదశి వ్రత ఆచరణ విధానం అత్యంత కఠినమైనది, క్రమశిక్షణతో కూడుకున్నది. వ్రతాన్ని ఆచరించదలచిన భక్తులు దశమి నాడే తమ మనస్సును, శరీరాన్ని సిద్ధం చేసుకోవాలి. దశమి నాడు కేవలం సాత్వికాహారాన్ని, అది కూడా పగటి పూట ఒక పూట మాత్రమే భుజించి, కాంస్య (కంచు) పాత్రలను, మాంసాహారాన్ని, ఉల్లి, వెల్లుల్లి వంటి తామసిక పదార్థాలను పూర్తిగా విసర్జించాలి. ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే, బ్రహ్మ ముహూర్తంలో లేచి, నదీ స్నానం లేదా తీర్థ స్నానం ఆచరించి, తెల్లటి వస్త్రాలను ధరించాలి. పూజా మందిరంలో శ్రీమహావిష్ణువు సువర్ణ లేదా రజత విగ్రహాన్ని ప్రతిష్ఠించి, మట్టి పాత్రలలో దీపాలను వెలిగించాలి. నిర్మలమైన మనస్సుతో తులసీ దళాలు, సుగంధ పుష్పాలు, చందనంతో స్వామిని పూజించి, 'ఓం నమో నారాయణాయ' అనే అష్టాక్షరీ మంత్రాన్ని నిరంతరం జపించాలి. రోజంతా హరికథా శ్రవణం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, గజేంద్ర మోక్షం, భగవద్గీత పఠనం చేయడం వల్ల ఆధ్యాత్మిక శక్తులు జాగృతమవుతాయి. ఏకాదశి నాడు సంపూర్ణ ఉపవాసానికి ప్రాధాన్యత ఉంది. అసక్తులు పండ్లు, పాలు వంటి ఫలాహారాన్ని స్వీకరించవచ్చు. రాత్రంతా నిద్రపోకుండా భజనలు, కీర్తనలతో జాగరణ చేయడం ఈ వ్రతంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం. మరుసటి రోజు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే స్నానాది కార్యక్రమాలు ముగించుకుని, విష్ణుపూజ చేసి, బ్రాహ్మణులకు లేదా పేదలకు అన్నదానం, వస్త్రదానం చేసిన తర్వాతే భోజనం చేసి వ్రతాన్ని ముగించాలి. దీనినే 'పారణ' అంటారు. ఈ విధంగా త్రికరణ శుద్ధిగా ఆచరిస్తేనే వ్రత ఫలం సిద్ధిస్తుంది.

పద్మిని ఏకాదశి కేవలం బాహ్య ఆచారాలకు సంబంధించిన పండుగ మాత్రమే కాదు; ఇది మనిషిని అంతర్ముఖుడిని చేసే అద్భుతమైన ఆధ్యాత్మిక సాధన. ఉపవాసం అనే పదానికి 'భగవంతునికి సమీపంగా వసించడం' అని అర్థం. ఆహారాన్ని త్యజించడం ద్వారా ఇంద్రియాలు తమ ప్రాపంచిక సుఖాల నుంచి మళ్లుతాయి. దీనివల్ల మనస్సు చంచలత్వం కోల్పోయి, ఏకాగ్రత లభిస్తుంది. ఆధునిక వైద్య శాస్త్రం మరియు పోషకాహార పరిశోధనలు సైతం ఏకాదశి ఉపవాసంలోని వైజ్ఞానిక సత్యాన్ని అంగీకరిస్తున్నాయి. నిరంతరం శ్రమించే జీర్ణవ్యవస్థకు నిర్దిష్ట వ్యవధిలో విశ్రాంతిని ఇవ్వడం ద్వారా శరీరంలోని అవయవాల పనితీరు మెరుగవుతుంది. శరీరంలో పేరుకుపోయిన విషపదార్థాలు (టాక్సిన్స్) బయటకు పంపబడి, రక్తం శుద్ధి అవుతుంది. ఉపవాసం వల్ల మెదడులోని నరాల చైతన్యం పెరిగి, మానసిక ఒత్తిడి తగ్గుతుందని, గుండె ఆరోగ్యానికి ఇది ఎంతో మేలు చేస్తుందని ఆధునిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సనాతన ధర్మం ఆరోగ్య సూత్రాలను ఆధ్యాత్మికతతో ముడిపెట్టి మానవాళికి అందించిన జీవన విధానానికి ఏకాదశి సంప్రదాయమే అతిపెద్ద నిదర్శనం.

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పద్మిని ఏకాదశిని భక్తులు పరమ పవిత్రంగా జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాల నుండి నగరాల వరకు ఉన్న వైష్ణవ ఆలయాలన్నీ హరినామ స్మరణతో మారుమోగుతాయి. తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం, భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయం, అహోబిలం, మంగళగిరి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఈ రోజున ప్రత్యేక అభిషేకాలు, ఊంజల్ సేవలు, సహస్రనామార్చనలు వైభవంగా నిర్వహిస్తారు. గృహాలలో మహిళలు సాయంత్రం వేళల్లో ఆకాశదీపాలు, తులసి కోట ముందు దీపారాధనలు చేసి లక్ష్మీనారాయణుల కృప కోసం ప్రార్థిస్తారు. ప్రస్తుత ఆధునిక కాలంలో, యాంత్రిక జీవన విధానం వల్ల మానవుడు తీవ్రమైన మానసిక ఆందోళనలను, అశాంతిని ఎదుర్కొంటున్నాడు. ఇటువంటి తరుణంలో పద్మిని ఏకాదశి వంటి పర్వదినాలు మనిషికి ఆత్మనిగ్రహాన్ని, మానసిక ప్రశాంతతను మరియు నైతిక శక్తిని ప్రసాదిస్తాయి. భౌతిక సంపదల వెనుక పరిగెత్తే క్రమంలో మానవత్వాన్ని, ఆధ్యాత్మిక విలువలను మరచిపోకూడదనే శాశ్వత సందేశాన్ని ఈ వ్రతం అందిస్తుంది. యుగయుగాలుగా భారతీయ సంస్కృతిని, సనాతన జీవన వైభవాన్ని సమున్నతంగా నిలిపిన ఇటువంటి పర్వదినాల ప్రాశస్త్యాన్ని తెలుసుకుని, వాటిని ఆచరించడం నేటి తరానికి ఎంతో ఆవశ్యకం.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

### - సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం
### - సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క

హైదరాబాద్, నినాదం:

మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రావిÖణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

**సంపాదకీయం**

# చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి !

ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మ డు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమ నాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జం◌ౖ□న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా`ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా`ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల వి దుగా `ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై`రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రా□లు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అభివృద్ధికి వరమా? ఉపాధికి ముప్పా?

**ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తున్న సాంకేతిక విప్లవం ఏదైనా ఉందంటే అది "ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI)". ఒకప్పుడు సినిమాల్లో మాత్రమే కనిపించిన "మనుషుల్లా ఆలోచించే యంత్రాలు" ఇప్పుడు నిజ జీవితంలోకి వచ్చేశాయి. మొబైల్ ఫోన్‌లో మాట్లాడే వాయిస్ అసిస్టెంట్ నుంచి, బ్యాంకుల్లో మోసాలను గుర్తించే వ్యవస్థల వరకు, ఆసుపత్రుల్లో రోగ నిర్ధారణ నుంచి రైతుకు వాతావరణ సూచనలు ఇచ్చే యాప్‌ల వరకు... AI ప్రతి రంగంలోకి చొరబడుతోంది. అయితే ఇదే AI భవిష్యత్తులో ఉద్యోగాలకు ముప్పుగా మారుతుందా? లేక సమాజానికి కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుందా? అన్న చర్చ ప్రపంచవ్యాప్తంగా సాగుతోంది.**

### AI అంటే ఏమిటి?

మనిషి చేసే ఆలోచన, నిర్ణయం, విశ్లేషణ, నేర్చుకునే సామర్థ్యాన్ని కంప్యూటర్లలో అమలు చేయడమే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్. అంటే మనిషిలా డేటాను అర్థం చేసుకుని, నిర్ణయాలు తీసుకునే యంత్ర వ్యవస్థ. Chatbots, Self-driving vehicles, Voice Assistants, Facial Recognition, Smart Robots అన్నీ AI ఉదాహరణలే.

### ఉద్యోగాలకు AI ముప్పు నిజమేనా?

AI వల్ల ఎక్కువగా చర్చకు వస్తున్న అంశం "ఉద్యోగాల కోత". ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు పదిమంది చేసే పనిని ఇప్పుడు AI ఆధారిత టూల్స్ ఒకరితోనే పూర్తి చేయిస్తున్నాయి.

### ప్రభావితమవుతున్న రంగాలు:

సాఫ్ట్‌వేర్ కోడింగ్, డేటా ఎంట్రీ, కాల్ సెంటర్లు, బ్యాంకింగ్ సేవలు
అకౌంటింగ్,
మీడియా కంటెంట్ తయారీ,
గ్రాఫిక్ డిజైన్, ఇప్పటికే అనేక కంపెనీలు AI వాడకంతో ఉద్యోగులను తగ్గిస్తున్నాయి. "ఆటోమేషన్" పేరుతో మనుషుల స్థానంలో యంత్రాలు వస్తున్నాయి. ప్రత్యేకంగా సాధారణ పనులు చేసే ఉద్యోగాలకు ప్రమాదం ఎక్కువగా ఉంది.

### సాఫ్ట్‌వేర్ రంగానికి దెబ్బ ఎందుకు?

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు గతంలో కోడ్ రాయడానికి గంటల సమయం తీసుకునేవారు. ఇప్పుడు AI కొన్ని నిమిషాల్లోనే కోడ్ సూచనలు ఇస్తోంది. టెస్టింగ్, బగ్ ఫిక్సింగ్, డాక్యుమెంటేషన్ వంటి పనులు ఆటోమేటిక్ అవుతున్నాయి. అందువల్ల కంపెనీలు తక్కువ మంది ఉద్యోగులతో ఎక్కువ పని చేయగలుగుతున్నాయి.
దీంతో కొత్త నియామకాలు, తగ్గుతున్నాయి.
ఫ్రెషర్లకు అవకాశాలు కష్టమవుతున్నాయి.
అధిక జీతాల ఉద్యోగాలపై ఒత్తిడి పెరుగుతోంది.అయితే మరోవైపు AI నేర్చుకున్న వారికి కొత్త అవకాశాలు కూడా వస్తున్నాయి. AI Engineers, Data Scientists, Cyber Security Experts, Machine Learning Specialists వంటి ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది.

### సమాజానికి AI వల్ల లాభాలేమిటి?

AIని కేవలం ఉద్యోగాల కోణంలో మాత్రమే చూడలేం. ఇది సమాజానికి అనేక రంగాల్లో ఉపయోగపడుతోంది. వైద్య రంగం, AI ఆధారిత స్కానింగ్ ద్వారా వ్యాధులను త్వరగా గుర్తిస్తున్నారు. క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణలో ఖచ్చితత్వం పెరుగుతోంది. వ్యవసాయం రైతులకు వాతావరణ హెచ్చరికలు, పంటల వ్యాధుల గుర్తింపు, నీటి వినియోగ నియంత్రణ వంటి సేవలు అందుతున్నాయి. విద్య
AI ద్వారా వ్యక్తిగత బోధన సాధ్యమవుతోంది. విద్యార్థి బలహీనతలను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వగలుగుతోంది.
రవాణా
ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, స్మార్ట్ ట్రాన్స్‌పోర్ట్‌లో AI కీలక పాత్ర పోషిస్తోంది.

### ప్రభుత్వ సేవలు

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, అవినీతి తగ్గించడం, డేటా విశ్లేషణ ద్వారా మంచి పాలన అందించడం సాధ్యమవుతోంది.

### ప్రభుత్వాలకు AI వల్ల ప్రయోజనాలేమిటి?

ప్రభుత్వాలు AIని ఇప్పుడు "భవిష్యత్తు పాలనా ఆయుధం"గా చూస్తున్నాయి.
ముఖ్య ప్రయోజనాలు:
ప్రజా సేవల వేగవంతం
పన్నుల ఎగవేత నియంత్రణ,
నేరాల విశ్లేషణ,
స్మార్ట్ సిటీల అభివృద్ధి,
ఆరోగ్య, విద్య రంగాల్లో మెరుగైన పర్యవేక్షణ,
ప్రకృతి విపత్తుల ముందస్తు హెచ్చరికలు.
భారత్ కూడా "డిజిటల్ ఇండియా", "AI మిషన్" పేరుతో AI అభివృద్ధిపై భారీగా దృష్టి పెడుతోంది. నిరుద్యోగులకు AI ఎలా ఉపయోగపడుతుంది?
AIని భయంగా కాకుండా "కొత్త నైపుణ్యాల అవకాశం"గా చూడాలి. గతంలో కంప్యూటర్లు వచ్చినప్పుడు కూడా ఉద్యోగాలు పోతాయని భయపడ్డారు. కానీ కొత్త ఉద్యోగాలు కూడా పుట్టుకొచ్చాయి. అలాగే AI కూడా కొత్త రంగాలను తెస్తోంది.
AI వల్ల వచ్చే కొత్త అవకాశాలు:
AI టూల్స్ ట్రైనింగ్,
డిజిటల్ మార్కెటింగ్,
యూట్యూబ్, కంటెంట్ క్రియేషన్,
ఫ్రీలాన్సింగ్,
డేటా అనలిసిస్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్
AI ఆధారిత స్టార్టప్స్
గ్రామీణ యువత కూడా మొబైల్, ఇంటర్నెట్ సహాయంతో AI టూల్స్ నేర్చుకుని ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయి.
AI వల్ల వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నాయి.

AIకి లాభాలున్నట్లే ప్రమాదాలు కూడా ఉన్నాయి.

### ప్రధాన ముప్పులు:

ఉద్యోగాల కోత
ఫేక్ వీడియోలు, డీప్ ఫేక్ మోసాలు,
వ్యక్తిగత గోప్యతకు భంగం,
సైబర్ నేరాలు,
యంత్రాలపై అధిక ఆధారపడటం,
మానవ ఆలోచనా శక్తి తగ్గిపోవడం.
అందుకే AIపై నియంత్రణ చట్టాలు అవసరం. టెక్నాలజీ మనిషిని నియంత్రించకుండా, మనిషి టెక్నాలజీని నియంత్రించే విధానం ఉండాలి.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఒకేసారి అవకాశం కూడా... సవాలు కూడా. దీనిని పూర్తిగా వ్యతిరేకించడం సాధ్యం కాదు. ప్రపంచం AI వైపు వేగంగా పయనిస్తోంది. కానీ ఈ మార్పులో మనిషి వెనుకబడకూడదు. విద్యా వ్యవస్థలో మార్పులు, కొత్త నైపుణ్యాలపై శిక్షణ, యువతకు సాంకేతిక అవగాహన పెంపు అత్యవసరం. "AI మన ఉద్యోగాన్ని తీసేస్తుందా?" అన్న భయంతో కాకుండా... "AIతో కలిసి ఎలా ఎదగాలి?" అన్న దిశగా ఆలోచించినవారే భవిష్యత్తులో నిలబడగలరు.

ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170.
kamareddyab@gmail.com

# ఉల్లికాడల గుడ్డు కూర.. ఇలా వండి తింటే..



కావలసిన పదార్థాలు:
**4 కప్పుల ఉల్లికాడలు, అయితే సన్నగా తరిమి పెట్టుకోవాలి. 4 గుడ్లు, 3 ఉల్లిపాయలు, 3 టమోటాలు, కట్ చేసిన పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 2 టేబుల్ స్పూన్స్ కారం, రుచికి తగినంత ఉప్పు, అర టేబుల్ స్పూన్ పసుపు, రెండు టేబుల్ స్పూన్స్ నూనెను తీసుకోవాలి తాలింపులోకి ఆవాలు, జీలకర్రను తీసుకోవాలి.**

**ఉల్లికాడలు గుడ్ల పులుసు తయారీ విధానం :** ముందుగా పోపుకు రెడీ చేసుకోవాలి. గ్యాస్ వెలిగించి పాన్ పెట్టి కొద్దిగా ఆయిల్ వేసి అది బాగా వేడి అయినా తర్వాత దానిలో, ఒక కప్పు ఉల్లిపాయ ముక్కలు, ఇంకా దానిలో నాలుగు పచ్చిమిర్చిని కూడా వేసుకోవాలి. ఇంకా దీనిలో కారం కొంచం తగ్గించాలి. అలాగే నాలుగు కరివేపాకు ఆకులు కూడా వేసి బాగా వేయించాలి.

ఈ మిశ్రమంలో ముందుగా ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వాసన పోయే దాకా బాగా వేయించి దానిలో ఒక కప్పు టమోటా ముక్కలు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఇంకా దీనిలో ఉప్పు వేసి మెత్తగా అయ్యే వరకు వీటిని బాగా బాగా ఉడికించాలి. కొద్దీ సేపటి తర్వాత దీనిలో సన్నగా తరిగి పెట్టుకున్న ఉల్లికాడలను కూడా ఈ మిశ్రమంలో కనీసం 15 నిమిషాల పాటు బాగా వేయించాలి.

చివర్లో కొత్తిమీరను వేసుకోవాలి : రెండు టేబుల్ స్పూన్స్ కారం కూడా వేసి ఆ తర్వాత గుడ్లను బ్రేక్ వేసి ఈ మిశ్రమంలో వేయాలి. అయితే, వీటిని వెంటనే మెల్లిగా కలుపుతూ మూత పెట్టి 15 నిమిషాల పాటు బాగా ఉడికించాలి. ఇంకా చివర్లో





కొత్తిమీర కూడా వేసి మిక్స్ అయ్యేలా కలుపుతూ గుడ్డు కూడా ఉల్లికాడలతో కలిసిపోయే వరకు స్టవ్ మీదే దీనిని బాగా వేయించాలి.

ఈ కూర తినడం వలన ఎన్నో లాభాలు: ఈ ఉల్లికాడల గుడ్డు కూరలో మంచి ప్రోటీన్స్ ఉన్నాయి. ఇంకా ఈ గుడ్లలో ఉండే పోషకాలు శక్తిని పెంచుతాయి అలాగే, ఉల్లికాడల్లో బాడీకి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు ఉన్నాయి. అలాగే , ఇది తిన్న వెంటనే మొత్తం అరిగిపోతోంది ఇంకా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

# పుష్కరస్నానం... పులకిస్తున్న భక్తజనం

- ఏడవ రోజు పెరిగిన భక్తుల రద్దీ
- చల్లబడిన వాతావరణంతో పెరిగిన భక్తుల తాకిడి
- పుష్కర స్నానం ఆచరించిన స్వామీజీలు



**భూపాలపల్లి ప్రతినిధి, మే 27(నినాదం):** సరస్వతి అంత్య పుష్కరాల్లో భాగంగా భక్తులు పుష్కర స్నానం ఆచరించి పులకిస్తున్నారు. బ్రహ్మ ముహూర్తాల్లో పుష్కర స్నానాలు చేస్తూ శివ నామ స్మరణతో భక్తి పారవశ్యంతో తేలిపోతున్నారు. అంత్య పుష్కరాలకు ఏడవ రోజు బుధవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజామున వర్షం కురివడంతో వాతావరణం చల్లబడగా భక్తులు తరలి వచ్చారు. త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించి సరస్వతి మాతకు మొక్కులు



సమర్పించుకున్నారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరుని దర్శించుకొని పూజలు చేశారు.

**పుష్కర స్నానం ఆచరించిన స్వామీజీలు..** సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి పీఠాధిపతులు, అవధూత స్వామీజీలు, మఠాధిపతులు కాళేశ్వరం చేరుకుంటుండటంతో క్షేత్రానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతోంది. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ బుధవారం పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీ ఆశీర్వచనాలు పొందేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.



**ఆకట్టుకుంటుకున్న పేరిణి నృత్యం..** కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలు సందర్భంగా దేవాదాయ శాఖ సహకారంతో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న "గుడి సంబరాలు" సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను విశేషంగా





ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ వ్యవస్థాపకులు, ప్రముఖ నాట్యాచార్యులు గురుశ్రీ గజ్జెల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం అద్భుతమైన పేరిణి నృత్య ప్రదర్శనను అందించారు. తెలంగాణ వైభవానికి ప్రతీకగా నిలిచే పేరిణి శివతాండవ నృత్యాన్ని ఉత్సాహభరితంగా ప్రదర్శిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమంలో భాగంగా పురుష కళాకారులు మేళాప్రాప్తి, తహన విన్యాసాలు, శివ పంచభూత శబ్దాలు ప్రదర్శించి పేరిణి నృత్యంలోని వీరరసాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళా కళాకారులు స్వాగత నృత్యం, గణపతి గద్య, దేవి కైవార నర్తనం, భవాని కౌతం వంటి అంశాలను భావప్రధానంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ



సంప్రదాయ కళారూపాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ కాళేశ్వరాన్ని ఆధ్యాత్మిక-సాంస్కృతిక కేంద్రంగా నిలుపుతున్నాయి.



# వంటింటి మసాలా కాదు..

## బంగారానికంటే ఖరీదు.. ప్రపంచ మార్కెట్‌ను ఊపేస్తున్న రెడ్ గోల్డ్!



**భారతీయ వంటకాల్లో సుగంధ ద్రవ్యాలకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే, వాటన్నింటిలోకి అత్యంత ఖరీదైనది, విలాసవంతమైనది ఏది అంటే ఎవరైనా వెంటనే కేసర్ (కుంకుమపువ్వు) అని చెబుతారు. అందుకే దీనిని రెడ్ గోల్డ్ లేదా ఎర్ర బంగారం అని కూడా పిలు స్తారు. కేసర్‌ను కేవలం వంటకాల్లో మంచి రంగు, సువాసన కోసమే కాకుండా.. ప్రాచీన వైద్యంలో, ఆధునిక ఔషధాలలో, సౌందర్య సాధ్ నాల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే, మార్కెట్లో లభించే అన్ని కేసర్లు ఒకే రకమైనవి కావు. వాటి నాణ్యత, సాగు చేసే ప్రాంతం ఆధారంగా వాటి ధరలు మారుతుంటాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన,ఖరీదైన కేసర్ రకాలగురించి ఇప్పుడు తెలుసుకుందాం.**


**కాశ్మీరీ మోంగ్రా కేసర్ (భారతదేశం):** ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యత కలిగిన అత్యంతఖరీదైన కేసర్‌గా భారతదేశానికి చెందిన కాశ్మీరీ మోంగ్రా కేసర్ గుర్తింపు పొందింది. కాశ్మీర్ లోని పంపోర్ ప్రాంతంలో ఇది పండుతుంది. ఈ కేసర్ పువ్వు మధ్యలో ఉండే కేవలం ముదురు ఎరుపు రంగు భాగాన్ని మాత్రమే వేరు చేసి దీనిని సేకరిస్తారు. ఇందులో ఎలాంటి పసుపు రంగు కాడలు ఉండవు కాబట్టి ఇది అత్యంత స్వచ్ఛమైనదిగా పరిగణించబడుతుంది. భారత మార్కెట్లో దీని ధర కిలో రూ. 2,50,000 నుండి రూ. 3,00,000 వరకు పలుకుతుంది. ముఖ్యంగా స్విట్జర్లాండ్ వంటి అంతర్జాతీయ మార్కెట్లలో దీనికి ఉన్న విపరీతమైన డిమాండ్ కారణంగా విదేశాలలో ఇది కిలో ఏకంగా రూ. 5,00,000 వరకు అమ్ముడవుతుంది.

**ఇరాన్ శర గోల్ కేసర్ :** ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే కేసర్‌లో అత్యధిక శాతం ఇరాన్ నుంచే వస్తుంది. ఇరాన్‌కు చెందిన శర గోల్‌రకం కేసర్ కూడా ఎరుపు రంగు దారాలను మాత్రమే కలిగి ఉంటుంది. ఇది మంచి సువాసన, రంగును ఇస్తుంది. అయినప్పటికీ, నాణ్యత, ఔషధ గుణాల పరంగా చూస్తే ఇది కాశ్మీరీ కేసర్ కంటే కొద్దిగా తక్కువగా పరిగణించబడుతుంది. అందువల్ల దీని ధర కాశ్మీరీ కేసర్ కంటే తక్కువగా ఉంటుంది.

**స్పానిష్ లా మంచా కేసర్:** యూరప్ ఖండంలో అత్యంత ఖరీదైన కేసర్‌గా స్పెయిన్‌కు చెందిన లా మంచా కేసర్ గుర్తింపు పొందింది. దీనిని ప్రత్యేకమైన పద్ధతిలో పొగబెట్టి ఆరబెడతారు. దీనివల్ల దీనికి ఒక ప్రత్యేకమైన సువాసన వస్తుంది. యూరోపియన్ వంటకాల్లో, ముఖ్యంగా రాయల్ డిషెస్‌లో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు.

**ధర ఎందుకు అంత ఎక్కువగా ఉంటుంది?:** కేసర్ పువ్వులు సంవత్సరంలో కేవలం కొన్ని రోజులు మాత్రమే వికసిస్తాయి. ఒక కిలో స్వచ్ఛమైన కేసర్‌ను తయారు చేయడానికి సుమారు 1,10,000 నుండి 1,70,000 పువ్వుల అవసరం ఉంటుంది. ఈ పువ్వుల నుండి కేసర్ దారాలను కేవలం చేతులతో మాత్రమే ఎంతో సున్నితంగా వేరు చేయాలి. ఈ విధమైన కఠినమైన శ్రమ, తక్కువ దిగుబడి కారణంగానే కేసర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసుగా నిలిచింది.

# ఏఐ వినియోగానికి భారత్ సారథ్యం




అంతర్జాతీయంగా కృత్రిమ మేథ (ఏఐ) వినియోగంలో తదుపరి దశకి సారథ్యం వహించేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉందని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (కోర్‌ఏఐ) జయ్ పారిఖ్ తెలిపారు.

దేశీయంగా డెవలపర్ల లభ్యత భారీ స్థాయిలో ఉండటం, కంపెనీలు ఏఐ వినియోగాన్ని వేగవంతం చేయడం మొదలైనవి సానుకూలాంశాలని వివరించారు. భారత్‌లో రూపొందిన హైపర్‌స్విచ్, ఈఆర్‌పీనెక్ట్స్, టూల్‌జెట్, బ్రూనో లాంటి ఓపెన్ సోర్స్ ప్రాజెక్టులను ప్రపంచవ్యాప్తంగా డెవలపర్లు ఉపయోగిస్తున్నారని ఓ బ్లాగ్‌పోస్ట్‌లో పారిఖ్ పేర్కొన్నారు.

'ఏఐ తదుపరి దశ అనేది అత్యుత్తమ మోడల్స్‌ని ఎవరు రూపొందిస్తున్నారనే అంశంపై కాకుండా వాస్తవ ప్రపంచంలో ప్రభావవంతంగా పని చేసేలా, విశ్వసనీయతతో, వేగవంతంగా ఎవరు వినియోగంలోకి తేగలగుతారనే విషయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఈ పరివర్తనకి సారథ్యం వహించడానికి భారత్ సర్వసన్నద్ధంగా ఉంది' అని తెలిపారు. డెలాయిట్ నిర్వహించిన 2026 సర్వే ప్రకారం విస్తృత స్థాయిలో ఏఐ వినియోగిస్తున్న 15 దేశాల జాబితాలో భారత్‌కి అగ్రస్థానం దక్కడం ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ సర్వేలో పాల్గొన్న సంస్థల్లో 40 శాతం ఎంటర్‌ప్రైజ్‌లు ఏఐని గణనీయంగానో లేదా పూర్తి స్థాయిలోనో వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయంగా ఇది సగటున 28 శాతంగా ఉంది.

**పటిష్టంగా డిజిటల్ మౌలిక సదుపాయాలు..** దేశీయంగా డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండటం భారత్‌కి మరో సానుకూలాంశమని పారిఖ్ చెప్పారు. 'భారత్‌లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) పటిష్టంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో గుర్తింపు ధృవీకరణ వ్యవస్థ, చెల్లింపుల వ్యవస్థ, డేటా ప్లాట్‌ఫాంలను భారత్ విస్తృత స్థాయిలో తీర్చిదిద్దింది. డిజిటల్ చెల్లింపుల విధానమైన యూపీఐ ప్రస్తుతం నెలకు 2,000 కోట్ల పైగా లావాదేవీలను ప్రాసెస్ చేస్తోంది. ఇది అంతర్జాతీయంగా జరిగే రియల్ టైమ్ చెల్లింపుల్లో దాదాపు సగం. డీపీఐతో ఏఐ అనుసంధానమవుతున్న నేపథ్యంలో ఆర్థిక సేవల నుంచి వైద్యం, విద్య వరకు అన్నింటా కృత్రిమ మేథ కీలక పాత్ర పోషించనుంది. తద్వారా ప్రపంచంలోనే తొలి భారీ ఏఐ పబ్లిక్ ఇన్‌ఫ్రా వ్యవస్థగా భారత్ ఎదగనుంది' అని పారిఖ్ తెలిపారు.

# హైదరాబాద్ అభివృద్ధికి భవిష్యత్ నైపుణ్యాలపై దృష్టి

## నారెడ్కో తెలంగాణ-ఈఎస్‌సీఐ మధ్య ఎంఓయూ.



**హైదరాబాద్ బ్యూరో,మే 27(నినాదం):** నిర్మాణ, మౌలిక సదుపాయాల రంగాలకు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యవంతుల తయారీ లక్ష్యంగా నారెడకో తెలంగాణ, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా నిర్మాణ రంగ నిపు ణుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సర్టిఫికేషన్ కోర్సులు, సామర్థ్యాభివృద్ధి కార్య క్రమాలు నిర్వహించనున్నారు. ప్రపంచ ప్రమాణాలు, ఆధునిక సాంకేతికతలు, సుస్థిరత విధానాలకు అనుగుణంగా శిక్షణ అందించడమే లక్ష్యంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు కొప్పుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదుగుతున్న నేపథ్యంలో నైపుణ్యవంతులైన మానవ వనరుల తయారీ అత్యంత కీలకమన్నారు. ఈఎస్‌సీఐ డైరెక్టర్ జనరల్ డా . జి . రమేశ్వర్ రావు మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణ రంగ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కోర్సులు రూపొందించి పరిశ్రమకు నిపుణులను అందిస్తామని తెలిపారు.

# ఖాదీ, గ్రామీణ పరిశ్రమల టర్నోవర్ రూ.1.87 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ బ్యూరో, మే 27(నినాదం) :** 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (ఖం×జ) చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల టర్నోవర్ తొలిసారిగా రూ.1.87 లక్షల కోట్లకు చేరినట్లు కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ తెలిపారు. 2013-14లో రూ.31,154 కోట్లుగా ఉన్న అమ్మకాలు, 2025-26 నాటికి రూ.1,87,105 కోట్లకు పెరిగి 501 శాతం వృద్ధిని సాధించాయి. ఉత్పత్తి రూ.26,109 కోట్ల నుంచి రూ.1,25,296 కోట్లకు చేరగా, ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 1.30 కోట్ల నుంచి 2.04 కోట్లకు పెరిగింది. పీఎంఈజీపీ పథకం కింద ఈ ఏడాది 66,494 కొత్త యూనిట్లు స్థాపించబడి, 7.31 లక్షల మందికి ఉపాధి లభించింది. మహిళల భాగస్వామ్యం కూడా పెరిగి, శిక్షణ పొందిన వారిలో 59 శాతం మహిళలే ఉన్నారు. ఖాదీ రంగ అభివృద్ధికి 'ఆత్మనిర్భర్ భారత్', 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలు దోహదపడ్డాయని అధికారులు తెలిపారు.

# 5 నెలల్లో 68% జంప్.. ఇన్ఫీని దాటేసిన అదానీ పవర్



గౌతమ్ అదానీకి చెందిన అదానీ పవర్ కీలక మైలురాయిని అందుకుంది. ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌ను అధిగమించి భారత్‌లో 11వ అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు కంపెనీ మార్కెట్ విలువ 68 శాతం వృద్ధి సాధించి రూ.4.85 లక్షల కోట్లకు చేరింది. ఈ క్రమంలోనే ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ (రూ.4.72 లక్షల కోట్లు)ను దాటేసింది.

బుధవారం ట్రేడింగ్‌లో ఎన్‌ఎస్‌ఈలో అదానీ పవర్ షేరు విలువ 3శాతం పెరిగి రూ.252 వద్ద 52 వారాల గరిష్టాన్ని తాకింది. వారం వ్యవధిలో ఈ షేరు విలువ 13 శాతం మేర లాభపడింది. గడిచిన ఏడాదిలో 126 శాతం మేర షేరు విలువ రాణించింది. గడిచిన మూడేళ్లలో 384 శాతం లాభపడగా.. ఐదేళ్ల వ్యవధిలో 1213 శాతం మేర లాభపడింది.

దేశంలో పారిశ్రామిక, గృహ అవసరాలకు అధిక విద్యుత్ డిమాండ్ ఉండటం అదానీ పవర్ షేర్లకు కలిసొచ్చింది. అదేవిధంగా ఏఐ, ఆంత్రోపిక్ కొత్త టెక్నాలజీల రాకతో ఐటీ కంపెనీలు కొన్ని నెలలుగా ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో ఆయా కంపెనీల షేర్లు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. దీంతో ఇన్ఫోసిస్ షేరు విలువ గడిచిన వారంలో నుంచి 3 శాతం పడిపోగా.. ఏడాదిలో 26 శాతం మేర పతనమైంది. ఈ క్రమంలోనే ఇన్ఫీని అదానీ పవర్ అధిగమించింది.

# నష్టాల్లో ముగిసిన సూచీలు.. సెన్సెక్స్ 142 పాయింట్లు డౌన్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. బ్యాంక్, ఫైనాన్షియల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో సూచీలు నష్టపోయాయి. ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందంపై అనిశ్చితి కొనసాగుతున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 141 పాయింట్ల నష్టంతో 75,867.80 వద్ద ముగియగా.. నిఫ్టీ 6.55 పాయింట్ల నష్టంతో 23,907.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.69గా ఉంది. సెన్సెక్స్ 75,939.86 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,009.70) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,748.21- 76,224.68 మధ్య చలించింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఎటర్నల్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, ఇండిగో షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 96.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,484 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# ఎల్ఐసీలో రూ.10వేల కోట్ల వాటా విక్రయానికి సన్నాహాలు

ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీలో మరోసారి వాటా విక్రయానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వచ్చే నెలలో ఈ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దాదాపు 2 శాతం వాటాకు సమానమైన షేర్లను విక్రయించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వాటా విక్రయం ద్వారా సుమారు రూ.10వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నాయి.

సంస్థాగత మదుపర్లకు ఈ వాటాలు విక్రయించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ జూన్ చివర్లో లేదా జులై ప్రారంభంలో ఉండొచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ లావాదేవీని నిర్వహించడానికి గోల్డ్‌మన్ శాక్స్,




మోతీలాల్ ఓస్వాల్, బీఎన్‌పీ పరిబాస్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ వంటి ప్రముఖ సంస్థలతో ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఓ విభాగం పనిచేస్తోందని తెలిసింది.

**జియో నుంచి సరికొత్త ప్లాన్.. రూ.200కే ఓటీటీ పాస్**
2022 మే నెలలో ఎల్ఐసీ 3.5 శాతం వాటాకు సమానమైన షేర్లను ఐపీఓ ద్వారా విక్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే సుమారు రూ.21 వేల కోట్లు సమీకరించింది. అయితే, సెబీ నిబంధనల ప్రకారం.. లిస్టయిన 10 ఏళ్లలోపు లిస్టెడ్ కంపెనీ తన పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను కనీసం 25 శాతానికి పెంచాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఎల్ఐసీలో 96.5 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను పెంచే ప్రయత్నాల్లో భాగంగానే ప్రభుత్వం ఈ తాజా వాటా విక్రయానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ప్రభుత్వం గానీ, ఎల్ఐసీ గానీ అధికారికంగా స్పందించలేదు.

# రిలయన్స్ ఏజీఎం తేదీ ఖరారు.. కళ్లన్నీ ఐపీఓపైనే

ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక సాధారణ సమావేశం (AGM) తేదీ ఖరారైంది. జూన్ 19వ తేదీన ఏజీఎం నిర్వహించనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి వీడియో కాన్ఫరెన్స్ రూపంలో ఈ ఏజీఎం నిర్వహించనున్నారు.

రిలయన్స్‌కు చెందిన డిజిటల్ వ్యాపారమైన జియో ప్లాట్‌ఫామ్ ఐపీఓ వేళ ఈ ఏజీఎం జరుగుతుండడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఐపీఓకు సంబంధించిన అప్‌డేట్స్‌ను ఏజీఎం వేదికగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో పాటు రిలయన్స్ భవిష్యత్ పెట్టుబడులు, రిటైల్ వ్యాపార విస్తరణ, న్యూ ఎనర్జీ వ్యాపారానికి సంబంధించిన కొత్త ప్రకటనలు కూడా ఈ వేదికగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

హీరో నుంచి సూపర్ స్ప్లెండర్ XTEC 2.0.. లీటరుకు 72ఎఎ మైలేజీ

మరోవైపు ఇటీవల త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన రిలయన్స్ ఇండస్ట్రీస్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో షేరుకు రూ.6 చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు గానూ జూన్ 5ను రికార్డు తేదీగా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపులకు ఏజీఎంలో ఆమోదం లభిస్తే సమావేశం జరిగిన వారం రోజుల్లో చెల్లింపులు జరుగుతాయి.







# హీరో నుంచి కొత్త స్ప్లెండర్ బైక్ వచ్చేసింది..

## అదరిపోయిన ఫీచర్స్.. తక్కువ ధరలోనే..



హీరో మోటోకార్ప్ భారతీయ ద్విచక్ర వాహన రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. ముఖ్యంగా మధ్యతరగతి వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్న 'సూపర్ స్ప్లెండర్' సిరీస్, 1990ల నాటి నుంచి నేటికీ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్‌గా కొనసాగుతోంది.

మారుతున్న కాలానికి, సాంకేతికతకు అనుగుణంగా ఈ ఐకానిక్ బైక్‌ను మరింత ఆధునీకరిస్తూ, హీరో మోటోకార్ప్ సరికొత్త 'సూపర్ స్ప్లెండర్ ఞుజఞ 2.0' మోడల్‌ను భారతమార్కెట్లోకి అధికారికంగా విడుదల చేసింది. నిత్యం ప్రయాణాలు చేసే ఉద్యోగులు, యువ తను ఆకట్టుకునేలా అద్భుతమైన ఫీచర్లు, సరికొత్త డిజైన్, ఆకర్షణీయమైన ధరతో ఈబైక్‌ను రూపొందించారు. ఢిల్లీ ఎక్స్-షోరూమ్‌ధర ప్రకారం దీనిని రూ. 86,500 లకే అందుబాటులోకి తీసుకురావడం విశేషం.

ఈ సరికొత్త మోటార్ సైకిల్ కేవలం రవాణాకే పరిమితి కాకుండా.. రైడర్లకు గరిష్ట మైలేజ్ , ఆధునిక కనెక్టివిటీ అనుభూతిని అందిస్తుంది. ఇందులో అమర్చిన 124.7 CC సింగిల్-సిలిండర్ ఇంజన్ 7,500 తీజూఎ వద్ద 10.7 ఎఫ్టజూ శక్తిని, 6,000 rpm వద్ద 10.6 చీవీ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్డ్ ఫ్యూయల్ ఇంజెక్షన్ టెక్నాలజీతో పాటు హీరో సంస్థకు చెందిన i3S ఐడల్ స్టాప్-స్టార్ట్ సిస్టమ్ వల్ల ఈ బైక్ లీటరుకు ఏకంగా 72 కిలోమీటర్ల అద్భుతమైన మైలేజీనిఇస్తుందని కంపెనీప్రకటించింది. అంతేకా కుండా.. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద బైక్ ఆగినప్పుడు శబ్దం లేకుండా, చాలా సులువుగా స్టార్ట్ అవ్వడానికి వీలుగా ఇందులో 'ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జనరేటర్' ఫీచర్‌ను జతచేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**పటాన్చెరు, మే27(నినాదం):** పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతిగూడెం, వావిలాల, గడ్డ పోతారం, అల్లి నగర్, కిస్తాయపల్లి, ఖాజీపల్లి, జిఎంఆర్ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## ఘనంగా అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి వర్ధంతి



**అల్వాల్, మే 27( నినాదం):** డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 91వ వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బిజెపి నాయకులు అల్వాల్ సర్కిల్ పరిధిలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారికి ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉంటూ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ డాక్టర్ అంబేద్కర్ గారి ఒక్కొక్క మెట్టు వెనుక రమాబాయి త్యాగాలు, ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ అణగారిన వర్గాలకు ఆమె ఎంతో సేవ సేవ చేశారని బిజెపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మోయి సుజాత, సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్, శ్రీనివాస్ వర్మ, అజిత్ సాయి,ఉదయ ప్రకాష్, లక్ష్మణ్ ముదిరాజ్, అనిల్ యాదవ్, చరణ్, ప్రదీప్, ఆనంద్, వంశీకృష్ణ, సాయి సచిన్, వేణు రాజు, పద్మిని,, స్రవంతి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైద్యారోగ్య అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్**



**హైదరాబాద్ ప్రతినిధి, మే 27 (నినాదం):** రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగ అభివృద్ధికి వైద్యులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హెల్త్ అండ్ మెడికల్ సలహాదారులు డాక్టర్ బల్మూర్ వెంకట్ పిలుపునిచ్చారు. బుధవారం మెడికల్ అండ్ హెల్త్ విభాగం స్టేట్ చైర్మన్ డాక్టర్ ఎం రాజీవ్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి ఆయన ఫోటో ఫ్రేమ్ అందజేసి, సన్మానించారు. రాష్ట్రంలోని ఆరోగ్య సేవల విస్తరణ, పేదలకు మెరుగైన వైద్య సదుపాయాల అందుబాటు, ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం వంటి అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య రంగంలో యువ డాక్టర్లు సేవా దృక్పథంతో ముందుకు రావాలని సూచించారు. మెడికల్ అండ్ హెల్త్ విభాగం తో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం రాజీవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్. పృథ్వి గౌడ్, స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్. సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్స లేకుండానే చిన్నారి గుండె రంధ్రం మూసివేత

**మెడికవర్ హాస్పిటల్స్ అద్భుత చికిత్స**



**రాజేంద‌ర్‌నగర్, మే 27 (నినాదం):** ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా, అత్యాధునిక సాంకేతికతతో నాలుగేళ్ల చిన్నారి గుండె రంధ్రాన్ని విజయవంతంగా మూసివేసి సరికొత్త జీవితాన్ని ప్రసాదించారు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు. మాస్టర్ వియాన్ పూజారి 4 సంవత్సరాలు, బరువు: 11 కిలోలు పుట్టుకతోనే గుండె పై గదుల మధ్య రంధ్రం ఉండటం ఏట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ దీనివల్ల చిన్నారి శ్వాస తీసుకోలేకపోవడం, తరచూ ఇన్ఫెక్షన్లకు గురికావడం, బరువు పెరగకపోవడం వంటి సమస్యలతో బాధపడ్డాడు. అత్యాధునిక చికిత్స: చిన్నారి తక్కువ బరువును దృష్టిలో ఉంచుకుని, సాంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీకి బదులుగా ట్రాన్స్‌క్యాథెటర్ డివైస్ క్లోజర్"విధానాన్ని వైద్యులు ఎంచుకున్నామన్నారు. ఛాతీ కోత లేదా శస్త్రచికిత్స లేకుండా, కేవలం కాలి రక్తనాళం ద్వారా చిన్న సూదిపోటు పరిమాణంలో క్యాథెటర్‌ను గుండె వరకు పంపి, ఒక ప్రత్యేక డివైస్ సహాయంతో గుండెలోని రంధ్రాన్ని పూర్తిగా మూసివేశామని తెలిపారు. ఒకే రోజులో కోలుకున్న చిన్నారి బుధవారం మీడియా సమావేశంలో ప్రముఖ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్ గుప్తా మాట్లాడుతూ... ఇంత తక్కువ బరువున్న పిల్లల్లో ఈ ప్రక్రియ అత్యంత నైపుణ్యంతో కూడుకున్నదన్నారు. శస్త్రచికిత్స లేకపోవడంతో చిన్నారి వేగంగా కోలుకుని, ఒకే రోజులో సాధారణ స్థితికి వచ్చాడని తెలిపారు. పిల్లల్లో ఇలాంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా గుర్తించి చికిత్స అందించడం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం చిన్నారి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యాడని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో సెంటర్ హెడ్ స్వరూప్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వికారాబాద్, మే 27(నినాదం):** జిల్లా పరిధిలోని పూడూరు మండలం మన్నేగూడలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలను బుధవారం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహనరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను కూడా స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చిరొట్టె సాగు ద్వారా భూమి సారవంతం పెరిగి రైతులకు మంచి దిగుబడులు లభిస్తాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వివోఏల కనీస వేతనాలు అమలు చేయాలి



**వికారాబాద్, మే 27(నినాదం):** ఐకేపి ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న వీ వో ఏ ల కు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిస్కారం కోసం గత కొన్ని రోజులుగా ధర్నా చేస్తున్నారు. బుధవారం కూడా జిల్లా పరిధిలోని నవాబుపేట ఐకేపి కార్యాలయం ఆవరణలో ధర్నా కొనసాగింది. కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,58 జీవో ను సవరించాలని, ప్రాజెక్టు డైరెక్టర్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, వేతనాలను ఖాతా ద్వారా జమచేయాలని, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలననే ప్రధాన డిమాండ్లతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు పొదుపు సంఘాలు అభివృద్ధికి నోచుకోవడంలో వీ ఏ వో ల పాత్ర కీలకమని అన్నారు. గతంతో పొచ్చుకుంటే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని అన్నారు. పొదుపు ఉద్యమంలో మేము సైతం అంటూ నిత్యం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం స్పంధించి వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

## 29న వికారాబాద్ ప్రభుత్వ ఏ.టీ.సీ ఐ.టీ.ఐ లో జాబ్‌మేళా



**వికారాబాద్, మే 24(నినాదం):** వికారాబాద్ ప్రభుత్వ ఏ.టీ.సీ, ఐ.టీ.ఐ నందు 29 మే న జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ ఆర్.నరేంద్ర బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళా లో ఐటీసీ లిమిటెడ్, కేఎల్ గ్రూప్, మహీంద్ర అండ్ మహీంద్ర జహీరాబాద్, గ్యాంట్రిక్స్, మొదలవు కంపెనీలు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్ ఎస్ సి, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వాళ్లు అర్హులు, ఈ అవకాశాన్ని వికారాబాద్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నెంబర్ 9177472488 సంప్రదించాలని తెలిపారు.

## బాధితులకు ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



**పటాన్చెరు, మే27 (నినాదం):** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన నోముల నరసింహ గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని బుధవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేషాం ఏకాదశి ప్రత్యేకపూజలు



**అల్వాల్, మే 27( నినాదం):** సర్వేషాశీ ఏకాదశి సందర్భంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి శ్రేణులు ప్రజలు సుఖశాంతులతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ గౌడ్, అనిల్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ వర్మ, లక్ష్మణ్ ముదిరాజ్, అజయ్ రెడ్డి, ఆనంద్ పద్మిని తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించొద్దు

**కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత**




**జవహర్ నగర్, మే 27 (నినాదం):** జన గణనలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించ రాదని ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు తీసుకోవాలని అధికారులను కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత ఆదేశించారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ కార్యాలయంలో జన గణన పై డిప్యూటీ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో సూపర్వైజర్లు ఎన్యూమరేటర్ల తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ దేశంలో జన గణన రంగం సిద్ధమైన నేపథ్యంలో తొలిసారిగా పౌరులు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా స్వయంగా తమ సమాచారాన్ని నమోదు చేసుకోవచ్చని భారత్ లో నివసిస్తున్న పౌరులకు మాత్రమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఆప్షన్ వర్తిస్తుందని చెప్పారు. జనాభా లెక్కల సమయంలో సేకరించి పౌరుల వ్యక్తిగత సమాచారం గోప్యమైందని ఆర్టిఐ కింద గాని కోర్టులో ముందు సాక్ష్యంగా గాని మరి ఇతర సంస్థలతోనూ పంచుకోరాదని స్పష్టం చేశారు. తెలంగాణలో ఇంటింటి సర్వే మే 11 నుండి జూన్ 9వ తారీకు వరకు నిర్వహిస్తున్నామని ఇందులో వలసలు వృత్తి విద్య సహా పౌరుల సామాజిక ఆర్థిక వివరాలు సేకరిస్తామని తెలిపారు. జనాభా లెక్కల లో గృహాల జాబితా గృహ గణ సందర్భంగా 33 ప్రశ్నలను సిబ్బంది అడుగుతారని తెలిపారు. సాధారణ జనాభాకు సంబంధించిన సందేహాలు స్వీయ గణనకు సంబంధించిన ప్రశ్నలు సహా అనేక రకాల అంశాలను ప్రస్తావించారు. జన గణన నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని తప్పుడు సమాచారం తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగేష్, సూపర్వైజర్లు, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత దృఢంగా ఉండేందుకు క్రీడా కాంప్లెక్స్ ఎంతో దోహదం





**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం సర్కిల్ గాజుల రామారం డివిజన్‌లోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ యువత మానసికంగా దృఢత్వంతో పాటు శారీరకంగా దృఢంగా ఉండాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్, రన్నింగ్ ట్రాక్, ఫుట్ బాల్, యోగ సెంటర్ తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకోవడంతో పాటు ఛాంపియన్ షిప్ లను సైతం నిర్వహించేలా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను చేపడుతున్నామన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తిచేసి క్రీడాకారులకు, సమీప కాలనీల వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ కమిషనర్ హరిప్రసాద్, డీఈ అనురాగ్, ఏఈ కళ్యాణ్, యూబిడి సర్కిల్ మేనేజర్ విజయ రాణి, పలు సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా పోలీస్ బందోబస్త్

**• ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్**




**వికారాబాద్, మే 27(నినాదం ):** బక్రీద్ ఈద్-ఉల్-అజ్హా పండుగ సందర్భంగా ప్రార్థన స్థలాల వద్ద పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. ప్రార్థనలు సజావుగా సాగేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు పండుగ రోజున ఈద్గాలు, మసీదుల వద్ద తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తి లేదా వస్తువును గమనించినా, లేదా జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలాంటి సమాచారం ఏదైనా తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు కూడా తెలిపారు.

# ఎంపీ ఈటల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు



**మల్కాజిగిరి, మే 27(నినాదం):** నేరేడ్ మెట్ డివిజన్ లోని వాయుపురి, డిఫెన్స్ కాలనీ, బృందావన్ కాలనీల అభివృద్ధి కొరకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారం తో నేరేడ్ మెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కృషి తో దాదాపు రూ.1.5 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా నేరేడ్ మెట్ డివిజన్‌లోని వాయుపురి కాలనీలో రూ.48 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను బుధవారం బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పార్టీ నాయకులు, స్థానిక కాలనీ సభ్యులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం వాయుపురి కాలనీలో దాదాపు రూ.1.2 కోట్ల అభివృద్ధి పనుల కోసం అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, మిగతా పెండింగ్ లో ఉన్న అభి వృద్ధి, రోడ్ల పనుల విషయమై కూడా కమిషనర్ తో నిరంతరం కలుస్తున్నామనీ, ఎంపీ ఈటల సహకారం తో డివిజన్ లో త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, అధికారులకు వాయుపురి కాలనీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్యనగర్‌లో జెకె శేఖర్ యాదవ్ పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ జగద్గిరిగుట్ట 280 వ డివిజన్ అంజయ్య నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. బస్తీ వాసుల కోరిక మేరకు ఆయన అక్కడి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు తెలిపారు. కొత్త బోర్ వేయించడం తో పాటు పాత బోర్లను మరమ్మతులు చేయించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన శేఖర్ యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త బోర్ ఏర్పాటు విషయాన్ని ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, శ్రీహరి, రమేష్, జగన్ ముదిరాజ్, ముత్యాలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న డివిజన్ బిఆర్ఎస్ నేతలు



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం):** సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో హనుమాన్ టెంపుల్ వెనుక సైడ్ గల్లీ రోడ్డు గుంతల మయంగా మారడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ దృష్టికి తీసుకొని రాగ ఇట్టి విషయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ నిధులతో వారి పడుతున్న ఇబ్బంది తొలగించేందుకు ఈ రోజు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించగా డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్,సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని గుత్తేదారుకు సూచించారు.

## విఓఏల నిరసనకు భాజపా సంఘీభావం



**కొడంగల్, మే27(నినాదం):** 10వ రోజుకు చేరిన విఓఏ ల సమ్మెకు బీజేపీ నాయకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. జగదీష్ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బాబయ్య నాయడు,మండలాధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ,విఓఏ ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదిరోజులు సమ్మె కొనసాగుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. విఓఏ ల సమస్యలను ఎంపీ డి కే అరుణ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ముకుందు దప్పు జగదీష్ ఇ మలేషం రాజారాంరెడ్డి నారాయణగౌడ్ అనిల్ నాయక్ రాజునాయక్ మహేందర్ అనిల్ గణేష్ పాల్గొన్నారు, వివోఏ లు సూర్య నాయక్ సురేందర్ రెడ్డి రూప్ల నాయక్ వెంకటయ్య బసప్ప మల్కాప్ప తారసింగ్ చరిత చంద్రకళ మహాలక్ష్మి దేవమ్మ అనిత శైలజ రూప నీలి బాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన హాకా వరిధాన్యం కేంద్రం



**మునుగోడు, మే 27 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం,నాంపల్లి మండలం. పెద్దాపురం గ్రామంలో, హక దొడ్డు సన్నాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ గాలెంక విజయ్ కుమార్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దొడ్డు రకం వరి ధాన్యం 62 లారీలు 441 రైతుల దగ్గర నుంచి 17735. 60 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్నాలు ధాన్యం 1 లారీ 10 మంది రైతులు 280.80 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో, లారీ ట్రాన్స్పోర్ట్ వెంకటరమణ, లారీ ట్రాన్స్పోర్ట్ సబ్ కాంట్రాక్టర్ రాజలింగం, కమిటీ సభ్యులు డాక్టర్ గాలెంక ఇందిర, భవాని, బూచపమ్మ, వెంకటమ్మ, రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సూచించిన వరి పొంగడాలనే వాడాలి

### ఏఈఓ ఋష్యేంద్రమణి



**మిర్యాలగూడ మే 27 (నినాదం):** ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే రైతులు విత్తుకోవాలని ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, మండల వ్యవసాయ అధికారి యం. ఋష్యేంద్రమణి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని విత్తనాల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రమోషన్ 8 వరి రకాలను మాత్రమే సాగు చేయాలని కోరారు. వాటిలో 140 రోజుల నుండి 150 రోజులకు కోతకు వచ్చే బిపిటీ 6204 సాంబమసూరి రకం, 120 నుండి 125 రోజులకు వచ్చే తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), 120 నుండి 125రోజులలో వచ్చే కెఎన్ఎం 1638, 130 నుండి 135 రోజులకు వచ్చే జైశ్రీరాం, 135 నుండి 140 రోజులకొచ్చే హెచ్ఎంటీ, సోనా, 125నుండి 136 రోజులకు వచ్చే డబ్ల్యూజిఎల్ 962, 140 నుండి 145 డబ్ల్యూజిఎల్ 44(సిద్ధి), 120 నుండి 125 రోజులకు వచ్చే జెజిఎల్ 1798 సాగు చేసుకోవాలి. సన్న దాన్యం పండించి లాభం పొందాలన్నారు.

## ఈద్గా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**నల్లగొండ ప్రతినిధి మే 27 (నినాదం):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, యువత సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమేర్,కార్పొరేటర్స్,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### నల్లగొండ 2 టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ



**నల్లగొండ ప్రతినిధి మే 27 (నినాదం):** శాంతి పద్ధతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. బుధవారంనల్లగొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిపాలన, శాంతి భద్రతల నిర్వహణ, నేర నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేస్ డైరీలు, పెండింగ్ కేసుల వివరాలు, కోర్ట్ డిస్పోజల్ రికార్డులు, వారంట్ అమలు స్థితి తదితర అంశాలను పరిశీలించారు. క్రైమ్ ప్రాపర్టీ రూమ్‌లో భద్రపరిచిన కేసు సంబంధిత వస్తువులు, స్వాధీనం చేసుకున్న సామగ్రి, వాహనాల నిర్వహణను తనిఖీ చేసి వాటిని శాస్త్రీయ పద్ధతిలో భద్రపరచాలని సూచించారు. కోర్ట్ రికార్డ్ రూమ్ నిర్వహణను పరిశీలించి కేసు పత్రాలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, జూదం, అక్రమ మద్యం, ఈవ్‌టీజింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.మహిళలు, వృద్ధులు, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళా సంబంధిత ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత పెంచి నేర నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించాలని తెలిపారు. వారి వెంట డిఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ఎస్బి సీఐ ఆది రెడ్డి, డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్, 2 టౌన్ ఎస్.ఐ సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

### తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరణ తప్పనిసరి

### ఊర చెరువు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఆదేశం



**హనుమకొండ, మే 27(నినాదం):** పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించబోమని హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి హెచ్చరించారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ముందుగా గోపాలపూర్ ఊర చెరువు వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఊర చెరువు డీసిల్టేషన్ టెండర్లు పూర్తయిన నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. అదేవిధంగా 56వ డివిజన్‌లోని గోపాలపూర్ ఊర చెరువు సమీపంలో "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమంలో భాగంగా చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త లేకుండా పరిశుభ్రంగా, సుందరీకరణతో తీర్చిదిద్దిన ప్రాంతాలను పరిశీలించి నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. 53వ డివిజన్ ఆదర్శ నగర్‌లో విండో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. బాలసముద్రంలో ఉన్న వెహికిల్ షెడ్, సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను తనిఖీ చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం తగిన స్థాయిలో జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలసముద్రంలోని వర్మీ కంపోస్టింగ్ యూనిట్, విండో కంపోస్ట్, బయో కంపోస్ట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్, బయో కంపోస్ట్ యూనిట్లు 100 శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయో మిథనైజేషన్ ప్లాంట్‌ను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సీఎంఓహెచ్ డాక్టర్ రాజారెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, డీఈ హర్ష వర్ధన్, సూపర్వైజర్ నరేందర్, ఎస్సై భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా కృష్ణారెడ్డి



**హుజూర్ నగర్, మే 27 (నినాదం):** హుజూర్ నగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన కంచర్ల కృష్ణారెడ్డిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పిలుపు మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జిగా నియమితులైనటువంటి ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రఘు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తను సభ్యత నమోదు కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ కంచర్ల కృష్ణారెడ్డికి హృదయపూర్వక స్వాగతం పలికారు.

## భారీ వర్షాలకు చెత్తతో నిండిన డ్రైనేజీలు

### చర్యలు చేపట్టిన కమిషనర్



**అమరచింత, మే 27, (నినాదం):** ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో డ్రైనేజీలు పొంగిపొర్లాయి. కొన్నిచోట్ల డ్రైనేజీలు కొట్టుకుపోవడంతో పాటు భారీగా చెత్త జామ్ అయిపోయింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ తెల్లవారు జామున మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించారు. పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పరిశుద్ధ కార్మికులతో తొలగించారు డ్రైనేజీలను పరిశీలించారు ఎప్పటికప్పుడు అప్రమత్తతో మరమ్మతులు చేయించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని చర్యలు చేపడతామని కమిషనర్ శశిధర్ అన్నారు. ఏడవ వార్డులో వర్షపు నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడ్డారు కమిషనర్ జెసిబి సాయంతో వర్షపు నీటిని తొలగించారు. పట్టణంలోని పలు మంచినీటి ట్యాంకులను పరిశీలించారు.

# ఘనంగా రమాబాయి వర్ధంతి

**• డాక్టర్ రాజు**



**మిర్యాలగూడ మే 27(నినాదం):** రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి ఆయన చదువు కోసం కూలి పని చేసి ఆయన చేశారని సామాజిక వేత్త,ప్రముఖ వైద్యులు జాడి రాజు అన్నారు. బుధవారం మిర్యాలగూడలో రమాబాయి 91వ వర్ధంతిని పరిష్కరించుకుని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడికిలి చేసి పట్టణాలకు వెళ్లి అమ్మి వచ్చిన డబ్బుతో కుటుంబ పోషణ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుకు సహాయం చేసిన మహనీయురాలని చెప్పారు. మహనీయురాలు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళపల్లి రవి, సర్పంచ్ బెజ్జం సాయి,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్, క్రాంతి నాయక్ బంటు వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, నరసయ్య, మంద్రి జోజి కుమార్ చిలుకూరి అభినవ్ చింతల బాలు,సామ సైదులు సామ కర్ణాకర్ నగేష్, కాకునూరి రవి, లక్క తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు ఉంటాయి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, మే 27( నినాదం) :** వానాకాల పంటల సాగులో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం ఉదయాదిత్య భవన్‌లో వ్యవసాయ , హార్టికల్చర్ శాఖల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల యజమానులు, వ్యవసాయ అధికారులు, ఏఈవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి ,నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకొంటాం నకిలీ విత్తనాల పట్ల , రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలపై సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు. రైతులు వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు దాని వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.ఏఎంఆర్పీ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బావుల కింద సాగు చేసుకునే విధానాలపై రైతులకు సూచనలు ఇవ్వాలని, ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. హార్టికల్చర్ పంటలలో మునగాకు సాగును ప్రోత్సహించాలని, రైతులకు వానాకాల పంటలపై పూర్తి వివరాలు తెలియజేయాలని చెప్పారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రతిరోజూ 6 వేల నమోదులు పూర్తి చేసేలా లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యానఅధికారీ సుభాషిని, తెలంగాణ సీడ్స్ రీజనల్ మేనేజర్ కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

# నల్లగొండ జిల్లా.. రాష్ట్రంలో అత్యధిక పని దినాలు కల్పించింది

### గ్రామీణ అభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్



**నల్లగొండ ప్రతినిధి, మే 27(నినాదం):** రాష్ట్రంలోనే అత్యధిక పని దినాలు కల్పించిన జిల్లాగా నల్లగొండ నిలిచింది అని రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణాభివద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నార.బుధవారం నల్గొండ జిల్లా, నార్కట్పల్లి మండల కేంద్రంలోఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ పరిశీలించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారు చేస్తున్న పనులను ప్రత్యక్షంగా చూసి, హాజరు శాతం, పనుల పురోగతి, పూర్తి చేసిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సహకారంతో పెద్ద గ్రామపంచాయతీలలో సంఘాలు ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మహిళలకు సంబంధించిన పలు సంక్షేమ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఒంటరి మహిళా పెన్షన్లు త్వరలోనే అందజేస్తామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించే అవకాశాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో టెక్నికల్ సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా పని దినాలు కల్పించడంలో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను అభినందించారు. సిబ్బందికి అవసరమైన సెల్‌ఫోన్లు, డేటా కార్డులు మరియు ఇతర సౌకర్యాలపై కూడా పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. స్పెషల్ కమిషనర్ లక్ష్మి, , జాయింట్ కమిషనర్ నరసింహులు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఏపీ డి నరసింహారావు, ఎంపీడీవో ఉమేష్ చారి, గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెంట ఉన్నారు.

## మహిళల సాధికారత కోసం..

# ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు





**• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మే 27 (నినాదం):** మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి చెప్పారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మహిళా వారోత్సవాలు జిల్లా మహిళా సమాఖ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా ప్రగతి, తెలంగాణ ఉన్నతి అనే నినాదంతో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మహిళా శక్తి అభివృద్ధి చెందితే తెలంగాణ మరింత ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణాభివృద్ధికి వెన్నెముకలుగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. మహిళల అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.అలాగే డీపీఎంలు నాగమల్లిక, కె. ప్రభాకర్, ఆనంద్ తదితరులు పాల్గొని మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళా శక్తిని ప్రతిబింబించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పిడి ఉమాదేవి, వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ఎల్ఎన్ మాధవి, అదనపు డీఆర్డీఓ సరోజ, జెడ్ఎంఎస్ అధ్యక్షురాలు ఇందిరా, జిల్లాలోని 7 మండలాల ఎంఎంఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ట్రాన్స్‌పోర్ట్ కోసం లారీలను అదనంగా సమకూర్చాలి





### కాంట్రాక్టర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మే 27 (నినాదం):** మిల్లుల వద్ద వరిధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలని, కావాలంటే హమాలి కార్మికులను అదనంగా రప్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని సప్తగిరి, శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి ఆయా ప్రదేశాల్లో వరి ధాన్యం నిల్వల కోసం జరుగుతున్న అన్లోడింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఆయా రైస్ మిల్లర్లతో మాట్లాడిన కలెక్టర్ వరి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం మరింతమంది కూలీలను ఏర్పాటు చేసుకొని లారీలను ఎక్కువసేపు నిలిపివేయకుండా వెంటనే అన్‌లోడ్ చేయాలని సూచించారు. గోదాముల్లో వరిని భద్రంగా నిల్వ చేయాలని తెలిపారు.శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ వద్ద మిల్లర్‌తో మాట్లాడిన కలెక్టర్ అదనపు నిల్వ స్థలాన్ని తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు.

**ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

కలెక్టర్ పెద్దమందడి మండల కేంద్రంలోని ఐకెపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు ఎన్ని వరి సంచులు తరలించారో, ఇంకా ఎన్ని సంచులు కొనుగోలు చేయాల్సి ఉందో ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌ను కలిసి లారీల కొరత తీవ్రంగా ఉందని, వరిని మిల్లులకు తరలించేందుకు అదనపు లారీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రవాణా ఖర్చులను తామే భరిస్తున్నామని రైతులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ లారీ రవాణా కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే మరిన్ని లారీలను కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే రైతులు చెల్లించిన రవాణా ఖర్చులను కాంట్రాక్టర్ నుంచి వసూలు చేసి రైతులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ పాండు నాయక్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల లక్ష్యం



**హుజూర్ నగర్ (మఠంపల్లి) మే 27 (నినాదం):** శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ నరసింహ వారి ఆదేశాల ప్రకారం.. మఠంపల్లి మండల కేంద్రంలో నాకాబందినీ బుధవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మఠంపల్లి పోలీసులు ప్రత్యేక నాకాబంది నిర్వహించారు. అందులో భాగంగా మట్టపల్లి నుండి హుజూర్నగర్ వరకు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నాకా బంది గురించి పోలీసు వారు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అక్రమ రవాణా మరియు అసంఘిక కార్యకలాపాలను అరికట్టడం జరుగుతుందని హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయొద్దని మైనర్లకు తల్లిదండ్రులు బైకులు ఇచ్చి రోడ్లమీద తిప్పొద్దని అట్టి చర్యలకు పాల్పడితే కఠినంగా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# నిర్మల్‌లో విస్తృతంగా 'కార్డెన్ అండ్ సెర్చ్'

### 80 వాహనాల స్వాధీనం

**నిర్మల్ ప్రతినిధి,సారంగాపూర్ : మే 27 (నినాదం):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామం లో పోలీసులు భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సోదాల్లో సరైన పత్రాలు లేని 75 ద్విచక్ర వాహనాలతో పాటు 5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పూర్తి అసలు పత్రాలను కలిగి ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ తనిఖీల సందర్భంగా నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామ భద్రత, నేరాల నియంత్రణ, యువత భవిష్యత్తు మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.






ఇందులో భాగంగానే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 69 ట్రాఫిక్ చలాన్లను అక్కడికక్కడే క్లియర్ చేయించి, రూ. 12,655 ల జరిమానా నగదును వసూలు చేశారు. దీనితో పాటు గ్రామాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనకు గానూ పోలీసులు 'గంజాయి గస్తీ' కార్యక్రమాన్ని నిర్వహించి, గంజాయి వినియోగం వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగం ఉంటుందని, ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని వివరించారు. అలాగే ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి చట్టవిరుద్ధ పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ విస్తృత తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమంలో నిర్మల్ రూరల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఎస్ఐలు శ్రీకాంత్, లింబాద్రి, గణేష్‌లతో పాటు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు.. రైతులు సుభిక్షంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి రూరల్ మే 27(నినాదం):** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పట్నాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన దాసరి మనోహర్ రెడ్డి కి గ్రామ ప్రజలు,గౌడ కులస్తులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని పలువురు కుటుంబ సభ్యులు తమ నివాసాలకు ఆహ్వానించగా,ప్రతి గడప వద్ద ప్రేమాభిమానాలతో దాసరి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై,రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందుతూ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,బీ.ఆర్.ఎస్,మండల మల్లేశం,పెద్దాపూర్ సర్పంచ్ తోగరు శ్రీనివాస్,విలేజ్ ప్రెసిడెంట్ పురెల్ల గంగయ్య,ఉప సర్పంచ్ కనక శేఖర్, జూలపల్లి సర్పంచు పి. శిరీష అనిల్, తేలుకుంట సర్పంచ్ సంపత్,బీ.ఆర్.ఎస్.నాయకులు కరాటే లక్ష్మణ్,గుండు మొగిలి,సాగర్, కరుణాకర్,నాగరాజు,గడ్డమీద శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక మేట.. ప్రమాదాల బాట



**మంచిర్యాల, మే27 (నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని తీగల్ పహాడ్ ఏరియాలో జాతీయ రహదారిపై ఇసుక మేటలా ఏర్పడింది. జాతీయ రహదారి కావడంతో నిత్యం వేల సంఖ్యలో రాకపో కలు సాగుతుంటాయి. ద్విచక్ర వాహనదారులు జారి కింద పడుతున్నా రు. వాహన దారుల కళ్ళలో దుమ్ము, దూళి పడడంతో పాటు రాకపోక లకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అధికారులు స్పందించి రహదారిపై ఇసుక లేకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## తాగునీటి పైపు లైన్ తొలగింపు



**మంథని మే 27( నినాదం) :** ముత్తారం మండలం ఓడెడ్ గ్రామ తాగు నీటి పైప్ లైన్ ను గ్రీన్ ఫీల్డ్ హై వే వారు తొలగించడం తో గ్రామస్థులకు తాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మానేరు నుండి గ్రామం లోకి తాగు నీటి పైప్ లైన్ ఉండగా మంగళ వారం గ్రీన్ ఫీల్డ్ హై కు సంబంధించిన వారు గుంత తవ్వడంతో పైప్ లైన్ ధ్వంసం అయిందని అప్పటి నుండి హై వే కు సంబంధించిన వారి కోసం విచారించిన వారు ఎవరూ అందుబాటులో లేరని అన్నారు. వేసవి కాలం తాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేపించాలని ఆమె కోరారు.

## పెద్దపెల్లి నూతన డిఆర్‌ఓగా బండి రాజేశ్వరి



**పెద్దపల్లి రూరల్ మే 27(నినాదం):** పెద్దపల్లి జిల్లాకు నూతన డి.ఆర్.ఓ గా బాధ్యతలు చేపట్టనున్న బండి రాజేశ్వరి.గత మూడు సంవత్సరాలుగా జిల్లా డి.ఆర్.ఓ పోస్ట్ కాళీ ఉడడంతో ఆస్థానాన్ని భర్తీ చేయడానికి పెద్దపల్లి డి.ఆర్.ఓ గా ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐ.టి.ఐ.కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



**పెద్దపల్లిరూరల్, మే27(నినాదం):** ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ప్రపంచ పొగాకు ఉత్పత్తులు వినియోగము మరియు పొగ పీల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.ప్రమోద్ కుమార్ ఆదేశము లతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డా.రాజమౌళి ప్రోగ్రాం అధికారి ఎన్.సి. డి,మాట్లాడుతూ,పొగాకు ఉత్పత్తులు వినియోగము మరియు పొగ పీల్చడం వల్ల క్యాన్సర్,గుండె సంబంధించిన మరియు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి.ఇది ఒక ప్రధాన ప్రమాద కారకంగా ఉందని విన్నవించడమైనది. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి మరియు పొగాకు నియంత్రణ చర్యలను బలోపేతం చేయడానికి,ప్రతి సం,రం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ 2026 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క ఇతివృత్తం ఆకర్షణను బహిర్గతం చేయడం: నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం.కోప్ట చట్టం,2003 కింద అమలు చర్యలో భాగముగా, బహిరంగ ప్రదేశాలు,బస్ స్టేషన్లు,రైల్వే స్టేషన్లు,విద్యా సంస్థలు మొదలగు ప్రదేశాల్లో పొగ తాగితే రూ,200 నుండి 10000 వరకు జరిమానా వేయబడును.కావున యువత పొగకు వినియోగానికి మరియు పీల్చడానికి దూరంగా ఉండాలని చెప్పినారు.ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి,ప్రినిపాల్ సిబ్బంది మధుసూదన్,ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను గాలికి వదిలేసిన ప్రభుత్వం

వరి ధాన్యం కొనుగోళ్లపై మొద్దు నిద్ర
ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులు
రైతు గోస బీజేపీ భరోసా పర్యటనలో
బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి



**మంథని మే 27 (నినాదం) :** రైతుల పండించిన వరి, మక్కలు, శెనగలు, కందులు కొనుగోళ్లను ప్రభుత్వం గాలికి వదిలేసిందని బిజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. రైతుల కోసం బిజెపి భరోసా పర్యటనలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 80 శాతం కొనుగోలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికి గ్రౌండ్ లెవెల్ మాత్రం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో లక్షల కొద్ది క్వింటాళ్ల వారి ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఉన్నాయన్నారు. సహచర మంత్రి శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గం లో సైతం మూడు కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడానికి కేంద్ర కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడానికి లారీల కొరత తీవ్రంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను విస్మరించిందని ధ్వజమెత్తారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చెయ్యకపోతే బిజెపి తరపున నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు పైన శ్రద్ధ వహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, బిజెపి మహిళా నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, చంద్రు పట్ల కీర్తి రెడ్డి, కందుల సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, జిల్లా కార్యదర్శి గట్టయ్య, కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, నాయకులు మారం శ్రీనివాస్, రాపర్తి సంతోష్, కొయ్యడ సతీష్, చిలువేరి సతీష్, కొండ లక్ష్మణ్, నాంపల్లి రమేష్, నారమల్ల కృష్ణ, బూడిద తిరుపతి, మల్లేష్, సదానందం, దేవేందర్, రాజు, శంకర్, చాంద్ పాషా, లక్ష్మణ్, సామల అశోక్, ఎడ్ల సాగర్, బొల్లంపల్లి లక్ష్మణ్, ఆకుల అరుణ్, విష్ణు, శ్రీరామోజి లక్ష్మణ్, గుడ్ల గురవేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ఉద్యోగాల పేరుతో భారీ మోసం

### ఫేక్ ఆర్డర్ కాపీలతో నట్టేట ముంచిన ఏజెంట్




**నిర్మల్ ప్రతినిధి, మే 27 (నినాదం):** నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి, నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఫేక్ ఆర్డర్ కాపీలతో మోసానికి పాల్పడిన ఉదంతం వెలుగుచూసింది. ఈ మోసానికి వ్యతిరేకంగా బాధితులు బుధవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి, నిరసన వ్యక్తం చేశారు. సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన రాథోడ్ వికాస్, రాథోడ్ శివకృష్ణ అనే ఇద్దరు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాము నిరుద్యోగంతో బాధపడుతున్న సమయంలో రాజేందర్ అనే ఏజెంట్ తమను సంప్రదించాడు. మెడికల్ కాలేజీలో ఆఫీస్ సబార్డినేట్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని ఇప్పించడానికి రూ. 2 లక్షలు ఖర్చవుతుందని నమ్మబలికాడు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందనే ఆశతో బాధితులు సదరు ఏజెంట్‌కు రెండు లక్షల రూపాయలు చెల్లించారు.

**నకిలీ నియామక పత్రాలతో దగా:**
డబ్బులు ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవడంతో, బాధితులు ఏజెంట్‌ను గట్టిగా నిలదీశారు. దాంతో ఆయన వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీలను అందజేశాడు. ఆ పత్రాలను తీసుకుని బాధితులు మెడికల్ కాలేజీకి వెళ్లగా, అక్కడ అలాంటి ఉద్యోగాలేవీ లేవని, ఆ ఆర్డర్ కాపీలు పూర్తిగా నకిలీవని (ఫేక్) కాలేజీ సిబ్బంది తేల్చిచెప్పి వారిని వెనక్కి పంపించేశారు.

**బాధితుల ఆవేదన.. అధికారులకు విన్నపం:**
తాము మోసపోయామని గ్రహించి ఏజెంట్ రాజేందర్‌కు ఫోన్ చేస్తే ఆయన ఫోన్ ఎత్తడం లేదని, ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని బాధితులు వాపోయారు. ఈ జిల్లాలో సదరు ఏజెంట్ చేతిలో డబ్బులు పెట్టి చాలా మంది నిరుద్యోగులు మోసపోయారని, అయితే వారు భయంతో బయటకు రావడం లేదని వికాస్, శివకృష్ణ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి సదరు వసూళ్ల ఏజెన్సీపై, ఏజెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డబ్బులు తమకు ఇప్పించి, న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## నిర్మల్ ఆర్టీసీ డిపోలో 29న కార్గో వస్తువుల వేలం!



**నిర్మల్ ప్రతినిధి, మే 27 (నినాదం) :** నిర్మల్ ఆర్టీసీ డిపో కార్గో సర్వీస్ ద్వారా బుక్ చేసి, రవాణా చేసిన తర్వాత లబ్ధిదారులు తీసుకెళ్లని పాత వస్తువులకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కే. పండరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీ (మే 29) న నిర్మల్ బస్ డిపో ప్రాంగణంలో ఈ వేలం ప్రక్రియ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా డిపోలోనే మూలనపడి, ఎవరూ క్లెయిమ్ చేయని వివిధ రకాల కార్గో వస్తువులను నిబంధనల ప్రకారం వేలం వేస్తున్నట్లు డీఎం వివరించారు. ఈ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల వ్యాపారులు, స్థానిక ప్రజలు ఈ నెల 29న ఉదయం 11:00 గంటలకు నిర్మల్ డిపోకు చేరుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఆర్టీసీ నిబంధనల ప్రకారం నిర్వహించే ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## వైద్య రంగానికి పెద్దపీట

### కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల,మే 27(నినాదం) :** జిల్లా ప్రజల సౌకర్యార్థం 2వ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత తో కలిసి ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపేట వేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 23 లక్షల రూపాయల విలువ గల 2వ డిజిటల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని మారుమూల ప్రాంతాలలో క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఈ మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, టి.బి. సమన్వయకర్త సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## పెట్రోల్ బంకు నిర్మాణంలో నిర్లక్ష్యం

నాసిరకం మెటీరియల్ వాడకం
కానరాని అధికారుల పర్యవేక్షణ
ఒక్క గాలి వానకే రేకుల షెడ్డు నేలమట్టం
లక్షల ప్రజాధనం వృధా
ప్రారంభం కాకముందే నే లమట్టం





**సుల్తానాబాద్, మే 27(నినాదం):** లక్షలాది ప్రభుత్వ నిధులతో సుల్తానా బాద్ సహ కార సం ఘం ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో నిర్మాణం అవుతున్న పెట్రోల్ బంక్ రేకుల షెడ్డు ఒక్క గాలివానకే నేలమట్టమేంది. సంబంధిత అ ధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా పెట్రోల్ బంక్ యొక్క రేకుల షెడ్డు నిర్మాణం నిర్లక్ష్యా నికి నిలువుటద్దంగా నిలబడింది. ప్రభు త్వ నిబంధన ల ప్రకారం మెటీరియల్ ను ఉపయోగించలేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రా మంలో నిర్మాణం చేపట్టిన పెట్రోల్ బంక్, ప్రారంభం కాకముందే నేలమట్టం అయిందని గుత్తేదార్ ఇష్టా నుసారంగా నిర్మించాడని, లక్షలాది ప్రజాధనం నే లపాలైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న గాలి వర్షాలకే పెట్రోల్ బంక్ యొక్క ని ర్మాణాలు కూలిపోతున్నాయి అంటే భవిష్యత్తులో పెట్రోల్ బంకు పరిస్థితి ఏంటోనని ప్రజలు అంటున్నారు.





## కోటి 25 లక్షల ప్రజాధనం వృధా

నాలుగు నెలలు కూడా ఆగని రోడ్డు.. ఇటుక బట్టీల లారీలే కారణం
రోడ్డును కాపాడాలంటూ పెద్దపల్లి కలెక్టర్‌కు వినతి





**సుల్తానాబాద్, మే 27(నినాదం):** కోటి 25 లక్షల రూపా యలతో నిర్మించిన తారు రోడ్డు ఇటుక బట్టీల మట్టి పాలు అయింది. నాలు గు నెలలు కూడా నిండ కుండానే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. వివరాల్లోకె ళితే సుల్తానాబాద్ మండలం కొదురుపాక ఎలిగేడు మండలం ము ప్పిరితోట గ్రామాల మధ్య పిడబ్ల్యుడి రోడ్డు నిర్మా ణం గత సమ్మక్క సారలమ్మ జాతర సందర్భం గా హడావిడిగా ఆగమేఘాలమీద రాత్రికి రాత్రే నా ణ్యత లేకుండా చేపట్టారు. ఇది ఒక ఎ త్తైతే అదే రోడ్డు గుండా కొదురుపాక గ్రామంలోని చెరువులో మట్టి పర్మిషన్ తీసుకుని కొందరు వ్యక్తులు పరిమి తులను మించి హెవీ లోడ్ తో అటువైపు గుండా లారీల ద్వారా మట్టిని తరలిస్తూ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యేందుకు కారణం అయ్యారు. కోటి 25 లక్షల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డు నాలుగు నెలలు కూడా ఆగకపోవడంతో స్థానిక ముప్పిరితోట ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొదురుపాక శివారులో తీసిన మట్టి పెద్దపల్లి కి త రలించేందుకు నిట్టూరు నిమ్మనపల్లి గ్రామాల గుం డా వెళ్ళవలసి ఉండగా ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకోవడంతో ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు స మాచారం. కోటి 25 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగ మైతే దీనిపై ఎవరు సమాధానం చె ప్తారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి సదరు మట్టి కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తుల దగ్గరనుండే ఇట్టి మొ త్తాన్ని రికవరీ చేయాల్సిందిగా అక్కడి ప్రజలు డి మాండ్ చేస్తున్నారు. దీనిపై బుధవారం కలెక్టర్ ను కలిసి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో సామాజిక కార్యకర్త ఆషాడపు వెం కటేష్, నారగోని విజయ్ కుమార్ , కోట సంపత్ కు మార్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చితే రూ.5 వేల నుండి 25 వేల జరిమానా

తాహాసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు
పర్యావరణ పరిరక్షణలో రైతులు భాగస్వాములు కావాలి



**సుల్తానాబాద్, మే 27(నినాదం):** వరి కొయ్యలు కాల్చిన రైతులపై ప్రభుత్వ నిబం ధన ప్రకారం 5వేల నుండి 25 వేల వరకు జరి మానా విధించాల్సివస్తుందని తాహసిల్దార్ బషీ రుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు మండల వ్యవసాయ అధికారులు హెచ్చరించారు.బుధ వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సుల్తానాబాద్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో మండల స్థాయిలో పంటల వ్యర్థాల వి నియోగం, వరి కొయ్యకాళ్ళు కాల్చడం వలన క లిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో దివ్య దర్శన రావు, తాహాసిల్దార్ బషీరుద్దీన్, మండల వ్యవ సా య అధికారి పైడితల్లి, ఏఈవోలు, గ్రామ సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు గ్రామ పాలనాది కారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి కొయ్యలను పొలాల్లో కాల్చడం వల్ల పర్యావర ణ కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవం తత తగ్గిపోతుందని తెలిపారు. అలాగే భూమి లో ని సూక్ష్మ జీవులు నశించి, భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుం దని వివరించారు. అలాగేవరి అవశేషాలను కాల్చిన రైతులపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం రూ.5 వేల నుండి రూ.25వేల వరకు జరిమానా విధించాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు. రోటావేటర్‌తో కలియ దున్నడం ద్వారా వరి అ వశేషాలు భూమిలో కలిసిపోయి సేంద్రియ కర్బ నం పెరుగుతుందని, తద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి పంటలకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.రైతులు వ్యవసాయ అవశేషాలను కాల్చకుండా సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని, పర్యావ రణ పరిరక్షణలో ప్రతి రైతు భాగస్వామి కావాలని అధికారులు కోరారు.

## భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గర్రెపల్లి సత్యనారాయణ



**మంథని, మే 27( నినాదం) :** భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గర్రెపల్లి సత్యనారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గర్రెపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మరింత బాధ్యత పెంచిందని, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశ్విని కుమార్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షుడు రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు దిలీప్ కుమార్ శర్మ, అడ్వైజరి కమిటీ సభ్యులు చిన్మయ చారి అభినందనలు తెలిపారు.

# కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

**రూ.50 కోట్లతో ఆర్నకొండ, మల్యాల ద్విచక్ర రహదారి విస్తరణ ప్రారంభం**

**త్వరలో కరీంనగర్,జగిత్యాల జాతీయ రహదారి పనులు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, మే27(నినాదం):** చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే ఎంతటి ఫలితాలు సాధ్యమవుతాయో నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజల కోసం సమిష్టిగా పనిచేయడం వల్లే నియోజకవర్గానికి భారీగా నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు. చొప్పదండి మండలం ఆర్నకొం డలో రూ.50 కోట్ల వ్యయంతో ఆర్నకొండ, గోపాల్‌రావుపేట, మల్యాల వరకు 35 కిలోమీటర్ల మేర సింగిల్ రహదారిని ద్విచక్ర రహ ఓదారిగా విస్తరించే పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొల గాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధులతో చేపడుతున్న ఈ పనులు పూర్తైతే స్థానిక ప్రజలతో పాటు పరిసర మండలాల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు ఇది సమీప మార్గంగా మారుతుందని చెప్పారు. రహదారి విస్తరణలో భాగంగా కల్వర్టులు, చిన్న వంతెనల నిర్మాణం కూడా చేపడతామని వెల్లడించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.దేశం, రాష్ట్రం లేదా గ్రామం అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండాల్సిందేనని బండి సంజయ్ అన్నారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత రహదారుల అభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. గత ఏడేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.20 వేల కోట్లకు పైగా కేంద్ర నిధులు తీసుకువచ్చామని, అందులో రూ.7 వేల కోట్లకుపైగా రహదారి నిర్మాణాలకు వినియోగించినట్లు వెల్లడించారు. రూ.2,147 కోట్లతో కరీంనగర్, వరంగల్ జాతీయ రహదారి, రూ.578 కోట్లతో ఎల్కతుర్తి, సిద్దిపేట జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్, జగిత్యాల జాతీయ రహదారి విస్తరణకు కూడా సుమారు రూ.2 వేల కోట్లతో త్వరలోనే శ్రీకారం చుడతామని చెప్పారు. అలాగే కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధుల ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 1,341 కిలోమీటర్ల రహదారులు నిర్మించామని, ఉపాధి హామీ గ్రామీణ రహదారి పథకాల కింద కూడా వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజల అభివృద్ధి కోసం అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు కలిసి రావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## బాలసదనం ప్రారంభానికి

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు చోటు లేదు**

**పెండింగ్ భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

**సుల్తానాబాద్ లోని బాలసదనం, వృద్ధాశ్రమం, తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనీఖీ చేసిన కలెక్టర్**





**సుల్తానాబాద్,మే27 (నినాదం):** మే 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమ ణారావు చేతుల మీదుగా బా ల సదనం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులనుఆదేశించారు.సుల్తానాబాద్‌లోని బాలసదనం, వృద్ధాశ్ర మం, తహసీల్దార్ కార్యాల యాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బు ధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మే 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుం ట విజయరమణారావు చేతుల మీదుగా బాలసదనం ప్రారంభోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బాలసదనం నిర్వహణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, చిన్నారులకుసౌకర్యవంతమైన, భద్రమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడి వసతులు, ఆహారం,పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండాఅవసరమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. తదుపరి సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, పెండిం గ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతి న పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా ద్వా రా వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవం తమైన సేవలు అందించాలని సూచించారు.తహ సీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలు తమ సమస్యలను నేరుగా తహసీల్దార్ దృష్టికి తీ సుకువెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయా ల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు స త్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పర్యటనలో బి.డబ్ల్యూ.ఓ. వేణుగోపాల్, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరొద్దీన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో ధాన్యం కొనాలి

**లేదంటే అధికారుల ఇళ్ల ముందు పోస్తాం**

**కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల హెచ్చరిక**



**కరీంనగర్, మే27(నినాదం) :** కరీంనగర్ నియోజకవర్గంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని రెండు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ధాన్యాన్ని జిల్లా అధికారుల ఇళ్ల ఎదుట పోసి ఆందోళన చేపడతామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం రోజున కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు, చేగుర్తి గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నెలన్నరగా ధాన్యం కొనుగోలు కాకపోవడంతో పాటు, ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలపై స్పందించిన గంగుల కమలాకర్ వెంటనే జిల్లా అదనపు కలెక్టర్‌తో మాట్లాడి, గోదాం నంబర్--7ను ధాన్యం నిల్వకు కేటాయించాలని కోరారు. అలాగే పౌర సరఫరా శాఖ అధికారులను కేంద్రానికి పిలిపించి సమస్యలపై నిలదీశారు. హమాలీలు, రవాణా వాహనాల కొరత ఉందని అధికారులు తెలియజేయడంతో గ్రామంలోని ట్రాక్టర్లను రవాణాకు వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. కూలీలను సమీకరించి ధాన్యాన్ని కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేశారు. చేగుర్తి కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని చూసిన ఎమ్మెల్యే రైతులకు ధైర్యం చెప్పారు. "నేను ఉన్నంత వరకు మీకు అన్యాయం జరగదు" అని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పాలనలో మే 5 నాటికే కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారమని, ప్రస్తుతం మే చివరికి వచ్చినా సగం కొనుగోళ్లు కూడా పూర్తికాలేదని విమర్శించారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లు, అధికారులపై నియంత్రణ కోల్పోయిందన్నారు. రెండు రోజుల్లో తడిసిన, తడవని మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేకపోతే అధికారుల ఇళ్ల ఎదుట ధాన్యం పోసి నిరసన తెలుపుతామని గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు**




**నిర్మల్ ప్రతినిధి, మే 27 (నినాదం):** జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. "నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్ జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్లు సంతోష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

N NADAM CINEMA

## ట్రోలర్స్‌ను పెద్దగా పట్టించుకోను

**పెద్ది మూవీపై జగపతిబాబు**




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశ మైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు. ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారని అన్నారు. అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటి వాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారని స్పష్టం చేశారు.

## పెద్ది మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే




గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్లటైంది.ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

## మా ఊరి వాతావరణమే ఎల్లమ్మకు చేరువ చేసింది



బలగం వేణు దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మలో హీరోగా దేవిశ్రీప్రసద్ నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ మొదలయ్యింది. తాను కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాని చేయడానికి స్ఫూర్తినిచ్చిన విషయాల్ని ఓ వీడియోతో పంచుకున్నారు దేవిశ్రీప్రసాద్. సంగీత దర్శకుడిగా సుపరిచితమైన ఆయన కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాతో తెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల దేవిశ్రీ ప్రసాద్ తన స్వగ్రామమైన వెదురుపాకని సందర్శించి, ఆ ఊరి జాతర వేడుకల్లో భాగమయ్యారు. అందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న జన్మించిన ఊరు వెదురుపాక. ప్రకృతి, గ్రామీణ జీవన సౌందర్యం గురించి తెలుసుకోవాలని మా నాన్న చిన్నప్పుడు మమ్మల్ని తరచూ చెన్నై నుంచి వెదురుపాక తీసుకొచ్చేవారు. మా మూలాలతో, మనుషులతో అనుబంధం కొనసాగాలని ఇక్కడే ఓ అందమైన ఇల్లు కూడా నిర్మించుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం ఎంత అందమైనవో నాకు నేర్పిన ఊరు ఇదే. ఆ అనుభూతులే నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడానికి స్ఫూర్తినిచ్చాయన్నారు.

## కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే



కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.




## సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకి ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028 Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787